
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 28, నవంబర్ 2023 16 పేజీలు



### నేటి నుండి డోర్ టు డోర్ క్యాంపెయిన్ తప్ప

## ఎటువంటి ప్రచారం చేయరాదు



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ 16లో...



2 లో..

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు, ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు మధ్య

# పోరు

- బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే మరోసారి దగాపడతారు
- కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసుకోండి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది, తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయి
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక

**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతన్న ఎన్నికలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు, తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ప్రజలు దీర్ఘంగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మరోసారి దగా పడి మోసానికి గురవుతారని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అములు చేసి రాష్ట్రష ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు.

### నేటితో ముగియనున్న

# ఎన్నికల ప్రచారం

- పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు
- సెక్టోరియల్ అధికారుల నియామకం
- గ్రామాల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దు



2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెల 30న రాష్ట్ర శాసనసభ పోలింగ్ జరగనున్న నేపథ్యంలో నేటి సాయంత్రం 5 గంటలతో ప్రచారం ముగియనుంది. గత పదిహేను రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఊరువాడ ప్రచార రథాలు, మైకులు, కళాకారుల పాటలతో మారుమోగింది. నేటితో ప్రచార మైకులు, పాటలు మూగబోనున్నాయి. ఈ మేరకు ఒక వైపు ఎన్నికల అధికారులు, మరో వైపు పోలీస్ శాఖ అధికారులు నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచారాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు గట్టి నిఘా కూడా ఉంచారు. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 3న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నెల 10న నామినేషన్ల స్వీకరణ ముగిసింది.

### ఓటేయాలంటే

## ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి



9లో...

చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త : ఓటు వేయడానికి వెళ్ళే వారు చాలా మంది తమకు బిఎల్ఓలు ఇచ్చిన ఓటరు చీటి పట్టుకుని కేంద్రానికి వెళ్తారు. గంటల కొద్ది వరుసలో నిల్చొని తీరా పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్ళినతర్వాత ఎన్నికల అధికారి ఓటరు చీటి కాకుండా ఇంకా ఇతర గుర్తింపు కార్డు ఏదైనా ఉందా అని అడిగితే

## ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

### కేంద్ర ఎన్నికల పరిశీలకులు విజయ్ సింగ్ మీనా,వినీత్ ఖన్నా

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనేల విధులు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల స్పెషల్ పోలీసు అబ్జర్వర్‌లు విజయ్‌సింగ్ మీనా,వినీత్ ఖన్నా సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల పోలీసు అబ్జర్వర్ లు విజయ్ సింగ్ మీనా,వినీత్ ఖన్నా, జిల్లా ఎస్.పి.అపూర్వరావుతో కలిసి కేంద్ర పార మిలటరీ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించారు.




8లో...

## నేటితో ముగియనున్న
# ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అయింది. ఆ తరువాత నుండి వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, వామపక్ష, బిజెపి పార్టీల అగ్రనేతలు సైతం ప్రచార సభల్లో పాల్గొని అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇక నేటితో ప్రచారానికి తెర పడనున్నందున వివిధ పార్టీల అభ్యర్థులు, పార్టీ శ్రేణులు పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ మేరకు జిల్లాలో 125 మంది సెక్టోరియల్ అధికారులను నియమించారు. కేంద్రాలకు ఈవిఎంలను సరఫరా చేయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించేంత వరకు సెక్టోరియల్ అధికారులదే భాధ్యత. అధికారులకు రూట్‌లు కూడా కేటాయించారు. ఆయా రూట్లలో ఓటర్ల సంఖ్యకనుగుణంగా పోలింగ్ కేంద్రాల భాధ్యత అప్పగిస్తున్నారు. ఒకొ ్కక్క పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారితో పాటు మరో ముగ్గురు పోలింగ్ విధులను నిర్వర్తించనున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి 31 మంది, తుంగతుర్తికి 37, సూర్యాపేటకు 29, కోదాడకు 28 మంది చొప్పున సెక్టోరియల్ అధికారులను నియమించారు.

సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తరలించాలి. ఆయా కేంద్రాల్లో వాటిని భద్రపరచాలి. పోలింగ్ నమోదు విషయమై ఒకటికి రెండు సార్లు తెలుసుకుని రెండు గంటలకొకసారి ఓటింగ్ నమోదు శాతాన్ని తెలియజేయాలి. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు లేకుండా పర్యవేక్షించాలి. పోలింగ్ ముగిసిన అనంతరం సెక్టోరియల్ అధికారుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎంలను ఆయా రూట్ల నుండి తీసుకురావాలి. సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కూడా ఇచ్చారు. రూట్లకు సంబంధించి హద్దులను కూడా నిర్ణయించి ఎక్కడ నుండి ప్రారంభమై ఏ రూట్‌కు వెళ్లాలో వివరాలను సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా జిల్లాకు అదనపు బ్యాలెట్లను కూడా తీసుకువచ్చి సిద్ధంగా ఉంచారు. మొదటగా 2435 బ్యాలెట్ యూనిట్లు, 1911 కం ట్రోల్ యూనిట్లు, 1863 వివిప్యాట్‌లు జిల్లాకు కేటాయించారు. పోటీలో అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో అదనంగా 570 బ్యాలెట్ యూనిట్లను తెప్పించి ఆయా నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఈ నెల 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు స్ట్రాంగ్ రూమ్‌ల నుండి ఓటింగ్ యంత్రాలను తీసుకెళ్లనున్నారు. ఆ తరువాత సెక్టోరియల్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాలకు తరలించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

కాగా నేటి సాయంత్రంతో ప్రచారం ముగియనున్నందున ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. స్థానికేతరులు, ఓటర్లు కాని వారు గ్రామాల్లో, వార్డుల్లో ఉండవద్దని కొత్త వ్యక్తులకు ఇళ్లల్లో, లాడ్జిలలో ఆశ్రయం ఇవ్వకూడదని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. 48 గంటలు ముందుగానే ప్రచారం నిలిపివేసేలా ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసినందున ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలన్నారు. 72 గంటల ముందు నుండే పోలీస్ తనిఖీలు ముమ్మరంగా ఉంటాయన్నారు. కార్డెన్ సెర్చ్ కూడా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పారా మిలిటరీ సిబ్బందితో గ్రామాల్లో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు. ఇదిలా ఉండగా నేటి సాయంత్రం 5 గంటల తరువాత అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని, ఎలాంటి పర్మిషన్లు కూడా ఇవ్వకూడదని ఎన్నికల కమీషన్ ఆదేశించడంతో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్‌ల వారీ సమావేశాలు నిర్వహించవద్దని ఓటర్లను ప్రలోభపెట్టడం, భయపెట్టడం, కానుకలు అందజేయడం, వాహనాలను ఉపయోగించి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం తదితర పనులు నిషేధమని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే ఎన్నికల ప్రాతినిధ్య చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు కూడా నిర్ణయించిన గడువులోపే ప్రచారాలను ముగించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ ప్రచార ఘట్టం ముగిసిన తరువాత ఒక వైపు ఎన్నికల అధికారులు, మరో వైపు పోలీస్ శాఖ అధికారులు మరింత నిఘా పెంచి పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు చర్యలు తీసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఖమ్మం,నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, జిల్లా ఎన్నికల అధికారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ, ఈ నెల 30న జరిగే పోలింగ్ కు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 97.5 శాతం ఓటర్ సమాచర స్లిప్పులు పంపిణీ చేసినట్లు, 27 వేల ఓటర్ సమాచార స్లిప్పులు సంబంధిత ఓటర్లు అందుబాటులో లేక పంపిణీ కాలేదని, అట్టి వానిని రిటర్నింగ్ అధికారులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్పు కేవలం సమాచారం కొరకు మాత్రమే నని, ఓటు వివరాలు ఆన్లైన్ లో, సంబంధిత బిఎల్ఓ ద్వారా తెలుసుకోవచని, లేకున్న ఓటు వేయవచ్చని, గుర్తింపు కార్డులు వెంట తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో 235315 క్రొత్త ఎపిక్ కార్డులు సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు, ఓటరు నమోదు చివరి రెండు రోజుల్లో దరఖాస్తు చేసిన 9900 మందికి ఏపిక్ కార్డులు సోమవారం అందినట్లు, వీటిని త్వరగా బట్వాడా కొరకు ఎన్నికల సంఘం బిఎల్ఓ ల ద్వారా చేయాలని అనుమతి ఇచ్చిందని, మంగళవారం లోగా రాజకీయ పార్టీల వారికి సమాచారం ఇచ్చి, పంపిణీ పూర్తిచేస్తామన్నారు. రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. పోలింగ్ ముగియు 48 గంటల ముందు, మంగళవారం సాయంత్రం నాటికి ఇతర జిల్లాలకు చెందిన వారు వెళ్లిపోవాలన్నారు. పోస్టల్ ఓటింగ్ చేపట్టి, ఎన్నికల విధుల సిబ్బందికి ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటుచేశామన్నాడు. ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ. డ్రై డే సందర్భంగా మంగళవారం సాయంత్రం అన్ని వైన్ షాపులు మూసిసిస్తారన్నారు. బయటి వ్యక్తులు జిల్లాలో ఉండడానికి వీలులేదన్నారు. 29 లోగా వాహనాల పాసులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సత్యం బాబు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు, ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు మధ్య పోరు

ఎన్నికల ప్రచార సభలో భాగంగా యాద్రాద్రి జిల్లా భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార సభకు వేలాదిమంది తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వారి ఉద్దేశించి ప్రసంగించారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న సీఎం కేసీఆర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని, అందుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మద్దతు పలుకుతుందని ఇది సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ రెండు పార్టీల ఒప్పదంతోటే అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఆమె వ్యాఖ్యానించారు. ఏ ఆశయం తోటైతే సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందో, ఆ ఆశయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భిన్నంగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆమె కొనియాడారు. నిరుద్యోగులకు గ్రూప్ 1 పరీక్షలు రెండు సార్లు నిర్వహించి, రెండు సార్లు అట్టి పరీక్షలను రద్దు చేయడంతో నిరుద్యోగులంతా రోడ్డున పడ్డారని, సోనియమ్మ ఇందుకేనా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఆమె ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల తప్పా కొత్త ప్రాజెక్టులు నిర్మించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే అవినీతి కుంభకోణంలో పేరుకుపోయిందని ఆమె అన్నారు. త్రిబుల్ ఆర్‌లో రైతుల భూములు కోల్పోతున్నామని, అలైన్మెంట్ మార్పిడి చేసి సమస్యను పరిష్కరించని పలుసార్లు రైతులు ధర్నాలు నిర్వహించి నివేదికలు అందజేసినా ప్రభుత్వానికి చేయడం లేదని, ఇక ప్రభుత్వం ఉన్నట్లా లేనట్లా అని ఆమె ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ హాయంలో కేంద్ర, రాష్ట్రాల్లో చేసిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులే తప్పా నేడు ఆయా పాలక ప్రభుత్వాలు చేసింది శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇల్లు, రైతులకు ఎరువుల సబ్సిడీ, విత్తనాల సబ్సిడీ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆమె వివరించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, చిన్న చితక వ్యాపారుల కోసం రుణ సదుపాయాలు అందజేసిన గణత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆమె అన్నారు. జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే నాథుడే లేడని ఆయన అన్నారు. భువనగిరి ప్రజలు నమ్మి రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపిస్తే ఆయన బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నేటి వరకు నష్టపరిహారం చెల్లించకపోవడం శోచనీయమన్నారు. త్రిబుల్ ఆర్ సమస్యను పరిష్కరించాలని రైతులు కలెక్టరేట్ ముందు పలుమార్లు ధర్నా చేసి, ఆ సమస్యను పరిష్కరించకుండా ఎక్కడ వేసిన గొంగలి అక్కడనే అన్న చందంగా స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే మనకెందుకు అన్నారు. పిల్లాయిపల్లి, బునిదిగాని కాల్వ పనులు నత్తనడకనే నడుస్తున్నాయని, భువనగిరి సమస్యలను ఏనాడు కూడా అసెంబ్లీలో వినిపించని ఎమ్మెల్యే ఉండి ఎందుకు లేక ఎందుకని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీ సేవ చేసేందుకు మీ ముందకు వస్తున్నానని, ఒక్కసారి భువనగిరి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించాలని కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎసిసి సెక్రెటరీ విశ్వనాథ్ తంగడిగి, కర్ణాటక మంత్రి శివరాజ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రే, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలికేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పోతుంశెట్టి వెంకటేశ్వర్లు, దొనకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.









## సాయి సన్నిధిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో గల సాయి సన్నిధి దేవాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుజంయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎప్పుడు భక్తులతో రద్దిగ ఉండే ఆలయం కార్తీక పౌర్ణమి కారణంతో తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయం కిక్కిరిసింది. సాయి దర్శనానికి భక్తులు అధిక సమంయ వేచి ఉన్నారు. భారీ సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం సాయి నామస్మరణతో మార్మోగింది. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, సాయినాధునికి పంచామృతాభిషేకం వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. కోటి వత్తులతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడంతో కార్టీక పౌర్ణమి వేళ నింగిలో చంద్రుడు నేలపైకి దిగివచ్చినట్టు దీపోత్సవాలతో ఆలయం వేలపున్నముల వెలుగులు విరబూశాయి.

## బాలాజీ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం


చౌటుప్పల్, నవంబర్ 27 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి సన్నిదానంలో శనివారం ఏర్పాటు చేసిన మూడో రోజు అన్నదానంను బండి స్వామి-సుజాత, బాలాజీ బోరెవెల్స్ యాజమాన్యం సౌజన్యంతో అయ్యప్ప మాలాదారణ చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు అశోక్‌గౌడ్, పోల్దాస్ నాగేష్, సవుడోజు మల్లేశంచారి, కళ్లెం నాగరాజు, చెరుకు రాము, కొత్తోజు వెంకటాచారి, పోల్దాస్ రాజేష్, చెవ్వగోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసోత్సవాలలో బాగంగా సోమవారం అందునా కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దూవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజు తెల్లవారుఝామునే భక్తులు స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.సాయంకాలం ప్రదోషకాలంలో కూడా కార్తీక దీపారధనలు చేసి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామి వారిని పూజించి తమ కోరికలను తీర్చుకోవచ్చని అర్చకులు ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో కళ్యాణి, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఆలయ కమిటి చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, కమిటి సభ్యులు చొల్లేటి శ్రీనివాస్, గర్దాసు వెంకన్న,కర్నాటి రమాదేవి, జయసుధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

బీబీనగర్, నవంబర్ 27 ప్రభాతవార్త



బీబీనగర్ మండలంలోని మహదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల్లో శివాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారి అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఎంపిడిఓ శ్రీవాణి, ఎస్ఐ యుగేందర్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉప సర్పంచు దండె అనిత ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాసులు తదితరులున్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. కార్తీక పౌర్ణమి సోమవారం రోజు రావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. పంచామృతాలతో పరమేశ్వరుడికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పాలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. రత్నవరం, సిరిపురం, వల్లాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## బిఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం

నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో కోదాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ పథకాలు ముందుకు సాగుతాయన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బడేటి చంద్రయ్య, ఖలీల్ అహ్మద్, భోనగిరి ఉపేందర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా శిక్షణ

నడిగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు మేకల నాగరాజు తెలిపారు. 18 - 35 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు శిక్షణకు అర్హులన్నారు. భర్తకు లేబర్ కార్డు ఉంటే 35 సంవత్సరాల వయస్సులోపు ఉన్న భార్య కూడా శిక్షణకు రావచ్చన్నారు. ఆధార్ కార్డు, లేబర్, రేషన్ కార్డు జీరాక్స్‌లు, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో సీఎస్‌సీ సెంటర్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 30 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చి యూనిఫామ్, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15 నుండి శిక్షణ ప్రారంభం కానున్నందున ఈ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు సీఎస్‌సీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

## జోరుగా బిజెపి ప్రచారం

చండూరు,27నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 209 బూత్ కమిటి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్,చెనగాని శేఖర్, సోమ బాల రాజు, కల్లెట్ల శంకర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర బలగాల కవాతు

త్రిపురారం,27నవంబర్,ప్రభాతవార్త:



నిష్పక్షపాతంగా, నిజాయతీగా, నిర్భయంగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ చేపట్టిన చర్యల్లో భాగంగా ప్రజల్లో మానసిక స్థైర్యం నింపేందుకు హోం శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమ వారం మండల కేంద్రంతోపాటు దుగ్గేపల్లి గ్రామంలో ఐటిబిటి కేంద్ర బలగాలు స్థానిక ఎస్ఐ కైకూరి వీరశేఖర్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అసాంతం కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకంలో జరుగుతుందని, అందుకు సహకరించి ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ రామయ్య,తదితరులు ఉన్నారు.


**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 11th April 2018, of Hon'ble J.F.C.M Court of Miryalaguda, Nalgonda District. FIR No. 74/2018 (Public Interest Foundation & Ors.Vs. Union of Indar & Anr.)

Name and address of candidate : GOPI VASUKULA, S/O. SOMULU, YADGARPALLY, MIRYALAGUDA, NALGONDA DISTRICT, TELANGANA - 508 207.

Name of political party : MARXIST COMMUNIST PARTY OF INDIA UNITED

Name of Election : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023

Name of the Constituency : Miryalaguda - 88

I, GOPI VASUKULA a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents :

A) PENDING CRIMINAL CASES

| Sl. No. | Name of the Court | Case No. and | Status of Case(s) | Section of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Miryalaguda Court | 303/2018 | Pending | U/SEC.324 r/w.34 IPC Miryalaguda. |

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

| Sl. No. | Name of the Court & punishment impose | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nill | Nill | Nill | Nill |

S/d

GOPI VASUKULA

## బిఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు

...ఎమ్మార్పిఎస్ టిఎస్

త్రిపురారం,27నవంబర్,(ప్రభాతవార్త):



దళితుల అభ్యున్నతి,సంక్షేమం కొరకు పని చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం లోని టిఆర్ఎస్ ప్రభుత్వానికే తమ సంపూర్ణ మద్దతని ఎమ్మార్పిఎస్ టీఎస్ నాగార్జున సాగర్ ముఖ్యనాయకులు గన్నెపాక లక్ష్మణ్ అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో ఆ సంఘం మండలా ధ్యక్షులు అవిరెండ్ల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకొరకు రెండు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ ,కేంద్రం తాత్సారం చేస్తుందన్నారు. దళితులకు ప్రత్యే గురుకులాలతో పాటు కెజి టూ పిజి ఉచిత విద్య, దళితబంధు తదితర పథకాలలో ప్రాధాన్యత నిచ్చిందన్నారు. సాగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కుమార్‌కు తమ మద్దతు తెలియజేస్తూ ఆయనకు సంఘీభావంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుమ్మరి విజయ్ ,జెర్రిపోతుల నాగయ్య,పడిశల సైదులు, బొజ్జ ఏసు,రమేష్, పాపయ్య, చంద్రయ్య, నాగరాజు, నాగయ్య,తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల కవాతు

.... ఎస్ఐ క్రాంతి కుమార్

చందంపేట,27నవంబర్,(ప్రభాతవార్త):



అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా చందంపేట మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో చందంపేట ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఐటిబిపి సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. అదేవిదంగా ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వాడుకోవాలని కోరారు. ఎవరైనా ఎలక్షన్‌కోడ్‌ను ఉల్లంఘించినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు.

## వైభవంగా రాములోరి కళ్యాణం

నార్కట్‌పల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండలం మాండ్ర కక్కిరేణి శివారులోని స్వర్ణగిరి లో ఇటీవలి నూతనంగా నిర్మించబడిన శ్రీశ్రీశ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమము, శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామివార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట ఆలయ మాజి ప్రధానార్చకులు కారంపూడి నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ, శ్రీ రామదాసు సేవా సమితి సభ్యులు, భక్తులు, గ్రామస్థుల సమక్షంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు.ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు నిర్వహించే సుదర్శన హోమం , మాసకళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, చైర్మన్ కోరారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వినియోగం, అన్నప్రసాద వినియోగం నిర్వహించారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి, మాండ్ర, కక్కిరేణి తదితర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి కొలుచుకున్నారు.



## శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



పౌర్ణమి తిథి సందర్భంగా మండల కేంద్రంలోని గోపలాయిపల్లి హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాలవేణుగోపాల స్వామి దేవాయలంలో సుదర్శన హోమం నిర్వహించారు.ఆలయ అనువంశిక ధర్మకర్త, చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామి వారి దివ్యసుదర్శన హోమాన్ని నిర్వహించారు.కార్తీక మాసం అందునా సోమవారం సందర్భంగా మండలం నలుమూలలనుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని కొలుచుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టు మరియు తులసి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు.అనంతరం స్వామి వారి తర్ద ప్రసాదాలను, దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ భార్య భవాని ఇంటింటి ప్రచారం

నాగార్జునసాగర్, నవంబర్ 27, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భగత్‌కుమార్ గెలుపు కోసం సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ హిల్ కాలనీలో భగత్ సతీమణి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మహిళలను కుటుంబ సభ్యులను కలిసి ఈఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. నాగార్జునసాగర్ నియోజక వర్గంలో తమరి అమూల్యమైన ఓటును నోములభగత్ కుమార్‌కు వేసి అభివృద్ధిని సాదిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి, వైస్ చైర్మన్ బిన్నీ, పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, చెన్నయ్య, సుధారాణి, పద్మజ, మాధవి, మంద శాంత,శరత్‌రెడ్డి, చాంద్‌పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి

మున్సిపల్ కమీషనర్ ప్రభాకర్‌రెడ్డి



**నాగార్జునసాగర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమీషనర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30వ తేదిన జరుగు అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలాన్ కాలనీలో 6064 ఓట్లు, హిల్ కాలనీలో 6947ఓటర్లు ఉన్నారని నందికొండ మున్సిపాలిటీలో 12 వార్డుల గాను 13,011 ఉన్నాయన్నారు. 14 బూతులు ఉన్నాయనితెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేటువంటి ఓటర్లకు వికలాంగులకు వృద్దులకు ఎలాంటి ఇబ్బంది లేకుండాఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

చిట్యాల్, నవంబర్ 27, (ప్రభాతవార్త):



రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చిట్యాల మున్సిపాలిటీలో స్థానిక పోలీసులతో కలిపి కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పి కె. అపూర్వరావు ఆదేశానుసారం చిట్యాల పట్టణంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈఫ్లాగ్ మార్చ్‌కార్యక్రమంలో నార్కట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. మహేష్, చిట్యాల ఎస్సై ఈ.రవి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు


హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 27 (ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం పవిత్రోత్సవాల చివరిరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఆరాధన, సేవాకాలం, బాలబోగం, నిత్యహోమం, మహా పూర్ణాహుతి, కుంభప్రోక్షణ,మంగళశాసనం, పవిత్ర వితరణ, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపి లక్ష్మణరావు, చైర్మన్ గండు సైదులు,అర్చకులు ముడుంబై హరీష కుమారాచార్యులు, మనోహరాచార్యులు,స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసా చార్యులు, పవన్‌కుమారాచార్యులు,లక్ష్మీనర్సింహాచార్యులు,వినోద్ కుమారా చార్యులు, అనంతాచార్యులు, సింగరాచార్యులు, శ్రీవాత్స వాచార్యులు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

మాడ్గులపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త:



తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల సీత్యాతండా గ్రామపంచాయతీలకు చెందిన పలువురు సోమవారం సిపిఎం పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఏరెడ్ల సతీష్‌రెడ్డి, గున్‌రెడ్డి నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, చిట్టేపు భరత్‌రెడ్డి, బానావత్ కృష్ణ, మంగ కోటేష్, పవన్, నాగేందర్, మణికంఠ, మహేష్, యాదగిరి, రాచూరి అనిల్‌రాజు, సంతోష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ మోసిన్‌అలీ, పొకల రాజు, కత్తి కనకారెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, షేక్ ఇమామ్ ఆలీ, వాంకుడోతు సుధాకర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు





నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

పరమశివుడు, శ్రీహరికి అత్యంత ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసోత్స వాలలలో భాగంగా తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని కార్తీక దీపారాధనలు చేసి స్వామి వారి అభిషేకములు ప్రత్యేకార్చనలు నిర్వహించారు. హర నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. హరిహరులకు ప్రీతికరమైన మాసం కావడంతో క్షేత్రంలో పరమశివుని అభిషేకములతో పాటు అక్కడే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములను కూడా భక్తి శ్రద్ధలతో ఆచరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం ప్రదోషకాలం పూజా అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి ప్రత్యేక వాహన సేవ నిర్వహించిన అనంతరం జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్ కుమార్‌ల ఆధ్వర్యంలో జ్వాలాతోరణ సేవను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దీపోత్సవాన్ని ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి సోమవారం కలిసిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. హరనామస్మరణతో గట్టు ప్రాంతమంతా మారుమ్రోగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించే జ్వాలా తోరణం, కళ్యాణోత్సవాన్ని తిలకించి అక్కడే నిద్రచేసేందుకు అనేక ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసమంతా ప్రాత: ప్రదోష వేళలో పరమేశ్వరుని సన్నిధిలో దీపారాధన చేయడం వల్ల సంపదలు, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని ఆలయ ప్రధానార్చకులు తెలిపారు.

## సాగర్‌లో కేంద్ర బలగాల కవాతు

నాగార్జునసాగర్, నవంబర్ 27, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో మరో మూడు రోజులలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాలైన ఇండో టిబెటియన్ బోర్డర్ ఫోర్స్ వారు నాగార్జునసాగర్, పైలాన్ కాలనీలో సోమవారం విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయపురి టౌన్ ఎస్ఐ సురభి సపంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నాగార్జునసాగర్‌లో మూడు రోజులలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, సంఘ విద్రోహ చర్యలు జరగకుండా ఎన్నికల ముందు సంఘ విద్రోహుకులకు ఒక హెచ్చరికలా బలమైన ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా అందరికీ ఒక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర బలగాలైన ఇండో టిబెటియన్ బోర్డర్ ఫోర్స్ వారితో సాగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మార్చ్‌లో మొత్తం 40 మంది కేంద్ర బలగాలు పాల్గొన్నారని అన్నారు. ఈ కవాతు యొక్కముఖ్య ఉద్దేశం ఎన్నికల సమయంలో చట్టపరమైన ఇబ్బందులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈమార్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు.

## గుర్రంపోడ్ మండలంలో జైవీర్‌రెడ్డి సుడిగాలి పర్యటన

గుర్రంపోడ్, నవంబర్ 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోగల పలు గ్రామాలలో సందర్శించారు. గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయవీర్ కుందూరు ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో కోలాట విన్యాసాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకంద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500ఆర్థిక సహాయం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీక పూజలు

మునగాల, ప్రభాతవార్త :

కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, కనకదుర్గ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేకువజామునే తలంటు స్నానాలు ఆచరించి గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీక పౌర్ణమి రోజు శివాలయంలో పూజలు నిర్వహించడంతో పాటు 365 దీపారాధన చేస్తే పుణ్యం లభిస్తుందని నమ్మకంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేపట్టారు. అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టడం జరిగింది. సాయంత్రం సమయంలో తిరిగి ఆలయాల్లో కోటి దీపారాధనలో భాగంగా తిరిగి పూజా కార్యక్రమం నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ఘనంగా బ్రూస్‌లీ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త



ప్రపంచంలోనే మార్షల్ ఆర్ట్స్‌లో గుర్తింపు తెచుచ్చుకున్న బ్రూస్‌లీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కరాటేమాస్టర్ శీలం వెంకీ అన్నారు. సోమవారం బ్రూ స్‌లీ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు, యువకులు, యువతులు స్వీయ రక్షణ కోసం కరాటే శిక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించండి

-ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నల్లమోతు భాస్కర్‌రావును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ప్రజలను కోరారు. సోమవారం పట్టణంలోని రామచంద్రగూడెం, భాగ్యనగర్‌కాలనీ ప్రాంతాల్లో స్థానిక కౌన్సిలర్ తిరుమలగిరి స్వర్ణలతప్రజం, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పట్టణ ప్రగతి, బిఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## వైభవంగా పూర్వక రుద్రాభిషేకములు

– భక్తులతో కిక్కిరిసిన స్వయంభు ఆలయం

మేళ్ళచెరువు నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కార్తీకసోమవార సహిత కార్తీక పూర్ణిమ సందర్భంగా ఏకాదశ మహా న్యాసపూర్వక రుద్రాభిషేకములు, రుద్రహోమములు, బిళ్వ అర్చనలు, ఆకాశదీపోత్సవం, కార్తీకదీపారాధన, అన్నప్రసాదవితరణ, కార్తీక విశేష అర్చనలు, అభిషేక ములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున 4గంటల నుండి ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసింది. ఓంనమఃశివాయ శివ నామస్మరణతో ఆలయమంతా మార్మోగింది. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీక ఆకాశ దీపోత్సవములు, కార్తీక దీపారాధనలు, కార్తీకదామోదర అర్చనలు, అభిషేకములు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వట్రా వెంకటరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ. యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెరిగిన ఆన్‌లైన్ లావాదేవీలు

చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:



ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినటువంటి రూ. 50వేల కన్నా అధికంగా తీసుకెళ్ళే నగదును అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. దీంతో ప్రజలు నగదురహిత లావాదేవీల వైపు మొగ్గుచూపుతున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉండడంతో ఆయా బ్యాంకుల యాప్‌ల ద్వారా లావాదేవీలు జరుపుతున్నారు. కొందరు బ్యాంకులకు వెళ్ళి నగదు బదిలీ చేస్తున్నారు. ఇదే తరుణంలో చెక్కులు, డీడీలు ద్వారా కూడా చెల్లింపులు అధికమయ్యాయి. యాప్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా బదిలీకి పరిమితి ఉండడంతో ఎక్కువ మొత్తం లావాదేవీలు జరిపేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నెట్‌వర్క్, బ్యాంకులసర్వర్లు మొరాయించడం తదితర సమస్యలతో ఆన్‌లైన్ లావాదేవీల్లో జాప్యంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల మందుతో పోలిస్తే ప్రస్తుతం నగదు రహిత లావాదేవీలు పెరిగినట్లు బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించండి

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



ఈనెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి మిర్యాలగూడ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును మరోసారి గెలిపించాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్‌ఎస్ మైనార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మహమ్మద్ ఫహిమోద్దీన్ అన్నారు. అదివారం నల్లమోతు భాస్కర్‌రావును భారీ మోజార్టీతో గెలిపించాలని సోమవారం పట్టణంలోని బంగారుగడ్డలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనార్టీలకు అత్యధికంగా నిధులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందన్నారు. షాదీముబారక్, 204 మైనార్టీ గురుకులాలు, జూనియర్ కళాశాలలు, విదేశి విద్యకు రూ.20లక్షలు, మైనార్టీ బంధు, మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమేనన్నారు. అయన వెంట మాజీ కౌన్సిలర్ ఎస్‌కె జానీ, ఎండి హబీబ్, మౌజంఅలీ, అబ్దుల్ రెహమాన్, జమీర్‌లున్నారు.

## గంగదేవిగూడెంలో యువకుడి దారుణహత్య

కట్టంగర్, నవంబర్ 27, ప్రభాతవార్త



యువకుడు దారుణహత్యకు గురైన సంఘటన మండలంలోని అయిటి పాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవిగూడెంలో చోటుచేసుకుంది. ఈ దారుణహత్యకు సంబంధించి నకిరేకల్ సిఐ ఎస్.రాఘవరావు అందించిన వివరాల ప్రకారం గంగదేవి గూడెంనకు చెందిన పోల బోయిన మల్లేష్(24) ఆదివారం రాత్రి దారుణహత్యకు గురికావించబడ్డాడు. హతుడు పోలెబోయిన మల్లేష్, పోలెబోయిన సైదులు, పోలెబోయిన వెంకన్నలు అన్నదమ్ములు. వీరిలో పోలెబోయిన సైదులు కుమార్తెను అదే గ్రామానికి చెందిన జక్కలి హరికృష్ణకు ఇచ్చి వివాహం జరిపించారు. అయితే గత కొంతకాలంగా హరికృష్ణకు అతని భార్యకు గొడవలు జరుగుతుండగా, ఈ గొడవల్లో సైదులుకు మల్లేష్,వెంకన్నలు మద్దతు పలుతుకున్నారని హరికృష్ణతోపాటు అతని సోదరుడు జక్కలి మల్లేష్లు పోలేబోయిన సోదరులపై కక్షను పెంచుకున్నారు. ఈక్రమంలో ఆదివారం రాత్రి జక్కలి హరికృష్ణ, అతని సోదరుడు జక్కలి మల్లేష్, ఎల్లావుల శ్రీను, పోలెబోయిన అశోక్లతోపాటు మరికొంతమంది పోలెబోయిన వెంకన్న ఇంటిపై కత్తులతో దాడిచేసి గాయపర్చగా ఇది గమనించిన పోలెబోయిన మల్లేష్ అక్కడికి రాగా అతనిపై వారు కత్తులతో దాడిచేయగా తీవ్రంగా గాయపడ్డారు. అప్పటికే కుటుంబసభ్యులు అంతా రావడంతో నిందితులంతా పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ మల్లేష్ను సమీపంలోకి కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కట్టంగూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కేసునమోదు చేసి శాలిగౌరారం సిఐ ఎస్.రాఘవరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలీసుల కవాతు

మునగాల, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తాడ్వాయి, మావరం గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు సోమవారం కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిస్సా ఆర్మ్మండ్ బలగాలతో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కవాత్తు నిర్వహించినట్లు సీఐ వీరరాఘవులు ఎస్సై లోకేష్ తెలిపారు. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఘర్షణకు పాల్పడితే కేసులతో పాటు చర్యలు తప్పవన్నారు.

## పులిచర్లలో పోలీసుల కవాతు

పెద్దవూర, నవంబర్ 27 ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికల దృష్ట్యా పెద్దవూర ఎస్ఐ ఎ.రమేష్, ఏఎస్ఐ వెంకట్రెడ్డి స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ పోలీస్వారు కలిసి సోమవారం పెద్దవూర మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో నీమానాయక్ తండా, పులిచర్ల, పోతునూరు, గేమ్యానాయక్ తండా, పాల్తీతండా, వూరబావి తండా, ఉట్లపల్లి తదితర గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అందరూ సహకరించి, గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఎవరైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# కార్తీక దీపాలతో కాంతులీడిన ఆలయాలు





### – ఆధ్యాత్మిక శోభతో నిండిన శివాలయాలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా నేరేడుచర ్ల పట్టణం, మండలంలోని శివాలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించడంతో కాంతులతోనిండి ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది.నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరా లయం, బూరుగులతండా గ్రామపంచాయతీ పరిధిలోని సోమప్ప దేవా లయంలో ఆలయపూజారులు ఉగ్రదండి శివప్రసాద్శర్మ,ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మహిళలు పుణ్యస్నానాలు చేసి వేకువజాముననే కార్తీక దీపాలు వెలిగించారు.ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయి అధిక సంఖ్యలో మహిళలు కార్తీక దీపాలు ఆలయ ప్రాంగణం అంతా వెలిగించడంతో ఆలయా లు వెలుగొందాయి.శివుడికి ఇష్టమైన సోమవారం కార్తీక పౌర్ణమి రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.కార్తీక దీపాలు వెలిగించిన అనంతరం దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.మండలం నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు,రాచకొండ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.సోమప్ప దేవాలయంలో భక్తులకు వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

# బిఆర్ఎస్ పాలనలోనే మైనార్టీల సమగ్రాభివృద్ధి

మాడ్గులపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే మైనార్టీల అభివృద్ధి సంక్షేమం సాధ్యమైందరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల నవీన్రెడ్డి, మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని తోపుచర్ల గ్రామంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన మైనార్టీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్ధి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావును మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు కట్టుబడి ఉన్నారన్నారు. అనంతరం గ్రామపంచాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మైనార్టీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పి ఖబరాస్తాన్ మస్జీద్లను నిర్మించి ఇమామ్ మౌజామ్లకు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి మిర్యాలగూడలో బిఆర్ఎస్ అభ్యర్ధి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావును మూడవసారి ఎమ్మెల్యే గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కత్తి కనకారెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, షేక్ ఖాసిం, షేక్ రహిమత్బీ, సర్ధార్, షేక్ ఇమామ్మాలీ, వల్లపుదాసు చంద్రశేఖర్, సత్తార్, షరీఫ్, ఉస్మాన్ లతీఫ్, రషీద్, రసూల్, షేక్ ఖాసింబీ, జరీనాబేగం, ఖాదర్ బీ, హుస్సేన్ బీ, హైమత్, ఆఫ్రిన్, షమీమ్, జానిబేగం, యాకుబ్ బీ, సల్మా జువేరియా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతుఉన్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం 36వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. సోమవారం కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు పుట్టినరోజు సందర్భంగా చందర్రావు, కొమరబండ వాస్తవ్యులు వంగవీటి జశ్రిత పుట్టినరోజు సందర్భంగా దాతలుగా వంగవీటి నాగరాజు, లోకేష్లు, మరొక దాతలుగా అనంతగిరి వాస్తవ్యులు సాధు బ్రహ్మానందం-గాయత్రి, వారి కకుమార్తె నాగ ప్రేమికలు నిలిచారు. సుమారుగా 250 అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పాలిక నరసింహారావు, ఈదుల యాదగిరి, గాదంశ్రీను, సతీష్, ఆశీర్వాదం, కొమెర వెంకన్న, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

మునగాల, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాదాలను గ్రామానికి చెందిన చింత పుల్లయ్య, మంగమ్మ, నెల్లూరి అన్వేష్, సీత, మండోవ శ్రీను, నాగమణిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ .. కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల తమకు ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ప్రతి ఒక్కరూ సహకరించినట్లు అయితే ప్రతి ఒక్కరికి పుణ్యం చేకూరుతుందన్నారు. నిత్యాన్నదానంలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వారి యొక్క ప్రత్యేక రోజులలో అన్నదానం చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు శ్రీనివాసరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, నారాయణ, ఆంజనేయులు, చారి, తదితరులు పాల్గొన్నారు.

## అటో బోల్తా: ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 27 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి బొడ్డ కృష్ణమూర్తి(50) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా మేడిపల్లి కృష్ణయ్య తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన ఆటోలో అదే గ్రామానికి చెందిన మృతుడు బొడ్డ కృష్ణమూర్తి, పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన మేడిపల్లి కృష్ణయ్యలు మిర్యాలగూడ వైపు వస్తుంగా ఆటో డ్రైవర్ జానీపాషా అతివేగంగా ఆటో నడుపుతూ అవంతీపురం సమీపంలోని సూర్యతేజ రైస్‌మిల్లు ఎదుట డివైడర్‌ను ఢీకొట్టడంతో ఆటో బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న కృష్ణమూర్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

## బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి

-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

రెడ్డికాలనీ(మిర్యాలగూడ), నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారంలో భార్గవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి కందట్ల అశోక్, రేపాల అనంతరెడ్డి, రాజ్‌కుమార్, శ్రీను, సుమతి, కార్తీక్, జ్యోతి, సునీత, లక్ష్మిలున్నారు.

## కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును గెలిపించాలి

-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు సతీమణి జయ

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 46వ వార్డు పరిధిలోని కలాల్‌వాడ, మెయిన్‌బజార్ తదితర ప్రాంతాల్లో స్థానిక కౌన్సిలర్ సలీంతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా ప్రాంతాల్లో ఓటర్లను కలుసుకొని బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి 27 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామా చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు దంపతులు సోమవారం కార్తీక దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివుడికి అభిషేకం, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు బూటకం: రాజ్యసభ సభ్యుడు లింగయ్యయాదవ్

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



కాంగ్రెస్ వాగ్దానాలు వట్టి బూటకం..ఎవరూ నమ్మడం లేదని, పేదవర్గాలకు, ఎంబిసిలకు సాయం చేసిందే సిఎం కెసిఆర్ అని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం 24గంటలు ఉచిత కరెంటు ఇస్తుంటే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు చాలని అనడం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్షన్నర మందికి రైతుబంధు సాయం అందించామని, అన్ని సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల మన్ననలు పొందామన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తనను మూడోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), బిఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డితో పాటు గుండెబోయిన కోటేష్‌యాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, దారం మల్లేష్‌యాదవ్, బిక్షంయాదవ్, కంచుగట్ల లింగయ్యయాదవ్, బచ్చనబోయిన మహేష్‌యాదవ్, చిమట ఎర్రయ్యయాదవ్, దారం సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

-కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి భగవత్ కిషన్‌రావ్

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి భగత్‌కేశవ్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుండి రాజీవ్‌చౌక్ వరకు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సాధనేని శ్రీనివాస్‌రావు గెలుపును కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి భగత్‌కిషన్‌రావుకరడ్‌జి మాట్లాడుతూ ప్రధానిమోదీ పదేళ్లపాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూసిన తెలంగాణ ప్రజలు ఈ సారి బిజెపికి అవకాశం కల్పించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలందరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి అభ్యర్థి సాధినేని శ్రీనివాస్‌రావును గెలిపించాలని అభ్యర్థించారు. బిజెపి ర్యాలీకి ఎంఆర్‌పిఎస్, జనసేన నాయకులు, కార్యకర్తలు మద్దతిచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, లచ్చిరెడ్డి, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, ఎడ్ల రమేష్, వెంకట్‌రెడ్డి, సత్యప్రసాద్, చల్లభట్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణయాదవ్, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, బంటు గిరి, ఎంఆర్‌పిఎస్‌నాయకులు మచ్చ ఏడుకొండలు, జనసేన నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్‌కు పలువురు ప్రముఖుల పరామర్శ





-అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన జనసందోహం

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మాతృమూర్తి బత్తుల వెంకటావమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో సోమవారం బిఎల్ఆర్‌ను సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించి మృతదేహం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో భాగంగా బిఎల్ఆర్ ఇంటి నుండి స్మశానవాటిక వరకు వందలాది అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చి కడసారిగా వీడ్కోలు పలికారు. తల్లి మృతదేహం వద్ద బిఎల్ఆర్ రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టాయి. పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తల్లి బత్తుల వెంకట్రావమ్మ అంత్యక్రియలు సోమవారం బిఎల్ఆర్ అభిమానులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో పాటు భారీగా తరలివచ్చిన జనసందోహం మధ్య అంతిమయాత్ర కొనసాగింది. దారి పొడువునా భాణాసంచపేలుస్తూ హిందు సంప్రదాయ ప్రకారం స్మశానవాటికలో మృతురాలి చిన్నకుమారుడు బత్తుల లక్ష్మారెడ్డి ఆమె చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, సారెడ్డి శంకర్‌రెడ్డి, ఎంపిటిసిఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి(సైదులు), పొదిల వెంకన్నయాదవ్, ఎంఎ సలీ, ఆరీఫ్, డాక్టర్ ముప్పా రామారావులున్నారు.

## వినూత్న రీతిలో కాంగ్రెస్ ప్రచారం

శాలిగౌరారం 27 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని మనిమద్దె గ్రామంలో మందుల సామెల్‌కు మన అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వాడ వాడలా డప్పుల దండోరా, ఆటపాటలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గొల్ల రామచంద్రు, మేడి ఎల్లయ్య, భూపతి శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి జాని, గొల్ల మహేష్, దొంతూరి అనిల్, కత్తుల సాయి, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో రాజగోపాల్ రాజకీయ శ్వాస తీయాలి

**కురుక్షేత్రయుద్ధంలో ధర్మాన్ని గెలిపించండి**
**కాంగ్రెస్ పార్టీ చచ్చిందని మళ్లెట్ల వచ్చావ్**
**నన్ను గెలిపించండి మీకు బానిసగా పని చేస్తా**
**బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి వ్యాఖ్యలు**

మునుగోడు నవంబర్ 27 ప్రభాతవార్త

బిజెపి పార్టీలోనే నా రాజకీయశ్వాస అని రాత్రికి రాత్రే దొంగల కాంగ్రెస్ పార్టీలో చేరి నానోటికాడ బుక్కని చెడగొట్టిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ప్రజా క్షేత్రంలోనే రాజకీయ శ్వాసతీస్తానని బిజెపి పార్టీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరిగే ఎన్నిక కురుక్షేత్రయుద్ధమని ఈ యుద్ధంలో ప్రజలు ధర్మాన్ని గెలిపించాలని కోరారు.రాజగోపాల్‌రెడ్డి యుద్ధానికి సైనికులు లేరని మైకుల ముందే యుద్ధం చేస్తాడని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందని,కాంగ్రెస్ పార్టీని ఎవరు కాపాడలేరని పార్టీకి రాజీనామా చేసినావ్ కదా మళ్లీ ఎందుకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చావని ప్రశ్నించారు.తుది శ్వాస వరకు బిజెపిలో ఉంటానని అంటివి మరి బిజెపి పార్టీని విడిచినవ్ నీలో శ్వాసలేదా అని అన్నారు.కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకొని 176 గ్రామాలు తిరిగి పార్టీని బతికించాను.రాత్రికి రాత్రి దొంగచాటుగా కాంగ్రెస్ పార్టీలో చేరి నీ రాజకీయ దుర్బుద్ధిని పోనిచ్చుకోలేదన్నారు. ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా ఉండి మునుగోడు నియోజకవర్గానికి ఏం చేశావని ఎవరైనా చస్తేనో, బతికితేనో అప్పుడప్పుడు వచ్చి 10రూపాయలు ఆర్థిక సాయం చేస్తావ్ తప్పమునుగోడు అభివృద్ధి చేయలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ బిజెపితోనే సాధ్యమవుతుందని మోడీ మాట ఇస్తే తప్పకుండా నిలబెట్టుకుంటాడని అన్నారు.కేంద్ర నిధులతో మునుగోడు అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మోహన్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, దర్శనం వేణు,బొడ్డు నాగరాజు గౌడ్, సురిగి నర్సింహగౌడ్, బుడిగె అశోక్, కర్నాటి లింగయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, ఏరు ఎల్లక్రాంతికుమార్, కందుల సూర్యప్రకాశ్‌గౌడ్, పందుల రవితేజ, జీడిమడ్ల జానీ తదితరులు



# పోల్ చీటి లేకున్నా...ఓటేయండి ఇలా !

చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:



జిల్లాలో ఇంటింటికి పోల్ చీటీల పంపిణీ చివరి దశకు చేరింది. బిఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల వద్దకే వెళ్ళి అందజేస్తున్నారు. ఇళ్ళలో లేని ఓటర్ల చీటీలను వారికి సమాచారం ఇచ్చి చీటీలను పక్కింటివారికి ఇస్తున్నారు. ఉపాధి కోసం వలసవెళ్ళడం, అడ్రస్ తప్పుగా ఉండటం వంటి పలు కారణాలతో కొందరికి చీటీలు అందడం లేదన్న ఆరోపణలున్నాయి. చీటి లేకపోవడంతో ఓటు వేసేందుకు పోలింగ్ సిబ్బంది అనుమతించరేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అయితే ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

**12 రకాల గుర్తింపు కార్డులలో...ఏదో ఒకదాన్ని చూపించాలి....**

ఓటరుపేరు, అడ్రస్, పోలింగ్‌కేంద్రం, క్రమ సంఖ్య వివరాలుపోల్ చీటీలో ముద్రిస్తారు. పోలింగ్ బూత్‌కు వెళ్ళి చీటి చూపించగానే గుర్తింపు కార్డు ఆధారంగా ఓటరు పేరు నిర్ధారించుకొని ఓటేయడానికి అనుమతిస్తారు.పోలింగ్ రోజు బిఎల్‌ఓలు కేంద్రం వద్ద అందుబాటులో ఉంటారు. వారి దగ్గర కూడా తీసుకోవచ్చు. ఓటరు జాబితాలో క్రమసంఖ్య చెప్పి ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దాన్ని చూపించాలి.అనంతరం ఓటర్లను పోలింగ్‌ఏజెంట్లు నిర్ధారిస్తే ఓటేసేందుకు అనుమతిస్తారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

**కేంద్ర ఎన్నికల పరిశీలకులు విజయ్ సింగ్ మీనా,వినీత్ ఖన్నా**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనేల విధులు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల స్పెషల్ పోలీసు అబ్జర్వర్‌లు విజయ్‌సింగ్ మీనా,వినీత్ ఖన్నా సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల పోలీసు అబ్జర్వర్ లు విజయ్ సింగ్ మీనా,వినీత్ ఖన్నా, జిల్లా ఎస్.పి.అపూర్వరావుతో కలిసి కేంద్ర పార మిలటరీ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారి మాట్లాడుతూ ఎన్నికల పారదర్శకంగా నిర్వహించుటకు తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, జిల్లాలో ఉన్న వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటుచేసిన రూట్ మొబైల్స్ వివరాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను, కమ్యూనికేషన్ వివరాలు, కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు, పోలింగ్‌కేంద్రాల రూట్ మ్యాప్,ఇవిఎం యంత్రాల సెక్యూరిటీ తదితర ఏర్పాట్ల గురించి అధికారులకు వివరించడం జరిగింది. కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జెర్వర్లు మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పోలింగ్‌రోజు పోలింగ్ స్టేషన్‌లవద్ద శాంతి భద్రతలు భంగం కలగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ బూత్ దగ్గర ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల అవతలని వాహనాలను ఆపే విధంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని,పోలింగ్ రోజున ఎక్కువ మంది ఒకే చోట గుమి కూడకుండా 144 సెక్షన్ విధించాలన్నారు. అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని, ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు అత్యవసర సమయంలో వినియోగించుకోనెలా సిబ్బంది ఉండాలని సూచించారు.






# మునుగోడు గడ్డమీద కాషాయ జెండా ఎగురవేద్దాం

**అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి.. బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి**





చండూరు, 27నవంబర్,ప్రభాతవార్త:

మునుగోడు గడ్డమీద కాషాయ జెండా ఎగురవేద్దాం అంటూ ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం బిజెపి రోడ్‌షో కార్యక్రమంలో భాగంగా చండూరు చౌరస్తాలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని తాగు,సాగు నీరు లేదన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఏనాడు అసెంబ్లీలో మాట్లాడలేదని ,నియోజకవర్గ సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు.రాజగోపాల్‌రెడ్డి తాను రాజీనామా చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు వచ్చాయంటూ ప్రచారం చేసుకోవడంలో మోసం ఉందని , కేవలం 18వేల కోట్లకు రాజీనామా చేశాడని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీని మోసం చేసి మళ్లి కాంగ్రెస్‌లోకి వచ్చిన వ్యక్తి రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.మునుగోడు నియోజకవర్గ బిడ్డగా తాను అభివృద్ధి చేస్తానని ,ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు మోడి కేంద్రంలో చేస్తున్న ఉచిత బియ్యం, 10లక్షల భీమా ఆయుష్మాన్ భారత్ ద్వారా అందిస్తుందని, మోడి తెలంగాణ రాష్ట్రానికి బిసి ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించారని అన్నారు.బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య,వైద్యం, పేదలకు ఇంటి స్థలం,తదితర పథకాలను వివరించారు. బిజెపి పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ,కోమటి వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు కాసాల జనార్థన్‌రెడ్డి, గందు వెంకట్‌గౌడ్, అనంత నరసింహగౌడ్, సోమ నరసింహా , పందుల సత్యంగౌడ్, బోడ ఆంజనేయులు గౌడ్,మాదగోని స్వామి, కాసాల దర్శన్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాల పండుగ పంపకాలు మెండుగ

**ఓ వైపు ప్రచారం చేస్తూనే నగదు, మందు పంపిణీ**

చిట్యాల రూరల్, నవంబరు 27, ప్రభాతవార్త:


శాసనసభ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుంది. సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే బహిరంగంగా చేసుకునేందుకు వీలుగా ఓటర్లకు గాలం వేసేందుకు అభ్యర్థులు తాయిలాల పంపిణీ ఇప్పుడు మొదలు పెట్టారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తాయిలాలు, డబ్బులు అందించేందుకు పక్కాగా వ్యూహం రూపొందిస్తున్నారు. ఎన్నికల సంఘం ఓటరు జాబితా రూపొందించినట్లే పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపించేందుకు జాబితాను తయారు చేస్తున్నారు.

నమ్మకస్తులకే ఇంచార్జి బాధ్యతలు అభ్యర్థులు తాము పోటీ చేస్తున్న నియోజకవర్గ కేంద్రాల్లోని మండలాలు, గ్రామాలకు తమకు నమ్మకమైన వారిని ప్రత్యేకంగా ఇంచార్జులుగా నియమించారు. ఓటర్లకు నగదు పంపిణీ వ్యవహారాలు బాధ్యతలు వీరికి అప్పగించినట్లు తెలుస్తోంది. ప్రతీ గ్రామం బూత్ స్థాయిలోనూ సదరు ఇంచార్జి సూచన మేరకు స్థానిక నాయకులు ఇంటింటికి తిరుగుతూ నగదు, మందు పంచేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. 20 నుండి 30 మందికి ఓటర్లకు ఓ నాయకుడిని కేటాయించి వారికి ఆయనతో డిజిటల్ లావాదేవీల ద్వారా విడతల ద్వారా నగదు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలతో పాటు మండలాలు, గ్రామాల్లో ఇప్పటికే పోలింగ్ బూత్ వారీగా ఖర్చులకు రోజుకు రూ.5నుండి రూ.15వేల వరకు నాయకులకు అందజేశారని ప్రచారం ముగిసిన తరువాత ప్రత్యర్థి పంపిణీ చేసేదాన్ని బట్టి నగదు జమ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఓటర్‌కు రూ. వెయ్యి నుంచి రూ. 2వేలు వరకుఇచ్చేందుకు ప్రధాన పార్టీ అభ్యర్థులు సిద్దమైనట్లు సమాచారం. ప్రతికూలత అధికంగా ఉన్నచోట ఒక్కో ఓటుకు రూ.500 ఎక్కువ ఇచ్చేందుకు కూడా వెనకాడొద్దని అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులతో చర్చించినట్లు సమాచారం.

# గౌడ సంఘాల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు, గుండాల, మోటకొండూర్ మండలాల గౌడకులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆలేరు ఎన్నికల ఇంచార్జ్ బూడిద భిక్షమయ్యగౌడ్‌లు గౌడస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ .. గౌడ కులస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందని వారన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం వివిధ పథకాలను ప్రతి బడుగు వర్గాలకు అందే విధంగా చేసిందన్నారు. ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో గౌడ కులస్తులు, బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని భిక్షమయ్య కోరారు. సమావేశంలో గౌడ కుల జిల్లా నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, గడ్డమీది పాండవిగౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, నాయకులు పంజాల వెంకటేశం, వివిధ మండలాల గీత కార్మిక, గౌడ కుల నాయకులు పాల్గొన్నారు.



# 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికకు సర్వం సిద్ధం

## ఓటు వేయనున్న 2,47,592 మంది ఓటర్లు

## నియోజకవర్గ వ్యాప్తంగా 308 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

## పోలీస్,పారా మిలటరీ సిబ్బంది నడుమ ఓటింగ్

**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త**

నవంబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించేందుకు పలు దఫాలుగా పివో, ఏపివో, ఓపివో ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తయింది. ఇందుకోసం 308 మంది పివోలు,308 మంది ఏపివోలు,616మంది ఓపివోలకు ఎన్నికల విధులు కల్పించారు.అలాగే ఈ ఎన్నికలకోసం పెద్ద సంఖ్యలో పారా మిలటరీదళాలు,నియోజకవర్గ సిఐ, ఎస్ఐ,ఇతర పోలీస్‌సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించారు.నియోజకవర్గంలో 2లక్షల 47వేల 592 మంది ఓటర్లు ఉండగా ఇందుకోసం నియోజకవర్గంలోని 7 మండలాల్లో హుజూర్‌నగర్, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెంలలో మొత్తం 308 పోలింగ్‌స్టేషన్లలలో ఓటు వేసేందుకు సిబ్బంది,పోలింగ్‌స్టేషన్లను సిద్ధం చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించి విధంగా ఈవిఎంల ద్వారా జరిగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ప్రశాం తమైన వాతావరణంలో ఓటు వేసేందుకు పోలీస్‌శాఖ పటిష్ట బందోబస్త్,రక్షణ ఏర్పాట్లు చేశారు.నియోజకవర్గంలోని హుజూర్‌నగర్ మండలంలో 50వేల 1 మంది ఓటర్లకు 58 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశారు. నేరేడుచర్లలో 35వేల 22 మంది ఓటర్లకు 43 పోలింగ్‌కేంద్రాలు, పాలకీడులో 20వేల 745మంది ఓటర్లకు 27 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.అలాగే గరిడేపల్లిలో 45వేల 632 మంది ఓటర్లకు 57 పోలింగ్‌కేంద్రాలు,మఠంపల్లి మండలంలో 36 వేల 868 మంది ఓటర్లకుగాను 45 పోలింగ్‌కేంద్రాలు, మేళ్ళచెరువు మండలంలో 33,312 మంది ఓటర్లకు 42 పోలింగ్‌కేంద్రాలు, చింతలపాలెం మండల ంలో 26వేల 12 మంది ఓటర్లకుగాను 36 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఎన్నికల ప్రచారం గడువు నేటిసాయంత్రం 5గంటలతో ముగుసు ్తందని తెలిపారు.మద్యంషాప్‌లు సైతం ఇదే మాదిరిగా 5గంటలకు మూ సివేసి 30న జరిగే ఎన్నికల అనంతరం షాప్‌లు తెరిచే అనుమతి ఉందని తెలిపారు.ఎన్నికల్లో ఎలాంటి హింసకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# ఓటరు మది... అభ్యర్థులు ఊహించినది

## ఓటరు నాడీ తెలుసుకోవడం అభ్యర్థులకు సవాలు

## మహిళల ఓట్లు ఎవరిని వరిస్తాయోననే గందరగోళంలో అభ్యర్థులు



**చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తుండటంతో జిల్లాలో అభ్యర్థుల ప్రచారం ఉవ్వెత్తున సాగుతోంది. ఏ వీధిలో చూసినా పార్టీల ప్రచారంతో హడావుడి కనిపిస్తుంది. ఓవేసు అభ్యర్థులు...మరోవైపు ద్వితీయ శ్రేణి నాయకులు,కార్యకర్తలు గ్రామాల్లోని వీధుల్లో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఉదయం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేసినా సరే.. తిరిగి రాత్రివేళలో అవే గ్రామాల్లో తమ పార్టీ పరిస్థితిపై అంచనాలు వేస్తున్నారు. అయితే ఏపార్టీ ప్రచారం నిర్వహించిన ఓటర్లు అధిక సంఖ్యలో వస్తుండటంతో నాయకులు ఆయా గ్రామాల్లో తమ పార్టీ బలంగానే ఉందని నమ్ముతున్నారు. కానీ ఓటర్లు మద్దతు ఎవరికి ఉందని మాత్రం నేతలు ఊహించలేకపోతున్నారు. కానీ ఇప్పుడు సులభంగా అంచనాలు వేయలేకపోతున్నారు. ఓటరు మదిలో ఏముందో అర్థం కాక అభ్యర్థులు ఆయోమయానికి గురవుతున్నారు.

### ప్రచారంలో మహిళలే అధికం

### కూలిపనులు వదులుకుని వస్తున్న వైనం

ప్రస్తుతం వివిధ పార్టీల నాయకులు తమ బలాబలాలను ప్రదరిశంచుకునేందుకు చేపడుతున్న ప్రచార కార్యక్రమంలో మహిళలు కీలకంగా మారుతున్నారు. ఇంటికి పరిమితమయ్యే అధికశాతం మహిళలు నేరుగా ప్రచారంలో కదం తొక్కుతున్నారు. కాలనీలకు తరలిస్తుండటంతో ఏపార్టీ అభ్యర్థి ప్రచారం నిర్వహించినా సరే వారే కన్పిస్తున్నారు. వీరు ఓట్లు ఎటువైపు వేస్తారో అంతుచిక్కడం లేదు. దీంతో మహిళల ఓట్లు ఎవరిని వరిస్తాయో తెలియని గందరగోళం అభ్యర్థుల్లో నెలకొంది.

### ప్రచార సమయంలో కనిపిస్తున్న జనం...

మున్సిపాలిటీలోని కాలనీలు, గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రచారానికి జనంఅధిక సంఖ్యలో హాజరవుతున్నారు. గ్రామ ప్రచారంతో పాటు రాష్ట్ర, దేశనాయకులు పాల్గొనే బహిరంగ సభలకు వచ్చేందుకు ఒక్కొక్కరికి రూ. 300 చొప్పున ఇవ్వడం మొదలైనప్పటి నుండి ఓటరునాడి తెలుసుకోవడం అభ్యర్థులకు సవాలుగా మారింది. ఏపార్టీవారు ఓటర్ల వద్దకు వచ్చి అడిగినా నేను మీ పార్టీనే అని చెబుతుండడం గమనార్హం.

# మండలంలో మారుతున్న ఎన్నికల సమీకరణాలు

**మునగాల, ప్రభాతవార్త :**

మునగాల మండలంలో అసెంబ్లీ ఎన్నికల తీరుపై నాయకులు మారారే తప్ప ఓటర్లలో ఆలోచన విధానం మారలేదని తెలుస్తుంది. మండలంలో ముఖ్య నాయకులు వారి స్వప్రయోజనాలు నాయకులు ఇటీవల కాలంలో పార్టీలు కండువాలు మార్చిన సంఘటన తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల ఓటర్లు ఒకవైపు, నాయకులు మరో వైపు ఉన్నట్లుగా మునగాల మండలంలోని ప్రతిగ్రామంలో ఇదే విధంగా ఉంది. ఐదేళ్ళకు ఒకసారి వచ్చేఎన్నికల్లో నాయకుల ప్రయోజనాల కొరకు పార్టీల్లో పరుగులు పెడుతూ పదవుల ఆంక్షతో గత పార్టీలను మరిచి కొత్త పార్టీలకు పోయి ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీన్ని తిప్పి కొట్టే విధంగా ప్రజలు నాయకుల మాటలు వినేందుకు సమూఖంగా లేరని పలువురు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తం పద్మవతి వైపు నాయకులు అమ్ముడు పోయి కొమ్ము కాస్తున్నారని పలువురు చర్చలు జరుపుకుంటున్నారు. ఓటర్ల నాడి కనిపెట్టడంలో రాజకీయ విశ్లేషకులకు అంతు చిక్కని పరిస్థితి దాపురించింది. పోటీలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ తనదైన శైలీలో గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ ఒంటరి పోరాటం బరిలో దిగారు. నాయకులు లేనప్పటికి తమవైపు ప్రజలు ఉన్నారనే నమ్మకంతో ప్రచారాన్ని ముందుకు సాగించారు.

దీంతో గ్రామగ్రామాల్లో బొల్లం మల్లయ్య యాదవ్‌కు బ్రహ్మరథం పడుతూ ఆయన గెలుపు దిశగా ముందుకు రావడం పట్ల పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో నాయకుల ప్రాబల్యం ఎక్కువ ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఓటర్లది అత్యధికంగా ఉన్నట్లయితే బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి రెండు రోజుల్లో నిర్వహించే ఎన్నికల్లో ఎవరికి ఏ మేరకు ఓట్లు పడతాయో, ప్రజలు తీర్పు ఎవరికి ఇస్తారో వేచి చూడాల్సిందే.

# రాజకీయ ప్రకటనలు జారీ చేయుటకు ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**



శాసనసభ సాధారణ ఎన్నికలో పోటీచేస్తున్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు, పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున నవంబర్ 29,30 తేదీల్లో దిన పత్రికలలో( ప్రింట్ మీడియాలో )రాజకీయ ప్రకటనల ప్రచురణకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ(ఎం.సి.ఎం.సి) ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,ఈ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేసిందని ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు.శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను విధిగా పాటించాలన్నారు. పోలింగ్ రోజు నవంబర్ 30 వ తేదిన,పోలింగ్ కు ముందు రోజు నవంబర్ 29 వ తేదిన ప్రింట్ మీడియాలో ప్రకటనలు జారీ చేయాలనుకుంటే మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి (ప్రీసర్టిఫికేషన్) పొందాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు ఇవ్వదలిచిన ప్రకటన కాపీ,సారాంశాన్ని జత చేసి నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రచురణ తేదీ కి రెండు రోజుల ముందు ఎం.సి.ఎం.సి కి దరఖాస్తు చేసుకుంటే ఎం.సి.ఎం.సి కమిటీ పరిశీలించి అనుమతి జారీ చేస్తుందని తెలిపారు. పోటీచేస్తున్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు,మీడియా ఈవిషయాన్ని గమనించి ఎంసిఎంసి అనుమతి తర్వాతే నవంబర్ 29,30 తేదీల్లో రాజకీయ ప్రకటనలు ప్రింట్ మీడియాలో ప్రచురించాలని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓటేయాలంటే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరి

## సమాచారం తెలుసుకునేందుకే ఓటరు చీటి




**చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త :**

ఓటు వేయడానికి వెళ్ళే వారు చాలా మంది తమకు బిఎల్ఓలు ఇచ్చిన ఓటరు చీటి పట్టుకుని కేంద్రానికి వెళ్తారు. గంటల కొద్ది వరుసలో నిల్చొని తీరా పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్ళినతర్వాత ఎన్నికల అధికారి ఓటరు చీటి కాకుండా ఇంకా ఇతర గుర్తింపు కార్డు ఏదైనా ఉందా అని అడిగితే చాలామంది దగ్గర నుంచి లేదు అని సమాధానం వస్తుంది. ఓటేయడానికి ఏదో ఒక గుర్తింపు కార్డు కావాలంటే మళ్ళి వెనకకు వచ్చి ఇబ్బందులు పడటం మనం చూస్తూవుంటాం. అందుకే ఓటేయాలంటే తప్పనిసరిగా సంబంధిత ఓటరు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు వెంట ఉంచుకోవాల్సిందే ఎన్నికల అధికారులు అందజేస్తున్న చీటి పోలింగ్ కేంద్రం, జాబితాలో ఓటరు క్రమసంఖ్య తదితర సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అందుకే ఎన్నిక సంఘం 12 గుర్తింపు కార్డులను సూచించింది.

### ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డులివే....

1. ఓటరు ఫోటో గుర్తింపు కార్డు, 2. ఆధార్‌కార్డు, 3, ఉపాధిహామీజాబ్‌కార్డు, 4. బ్యాంకు, తపాల ఖాతా కార్డు, 5. డ్రైవింగ్ లైసెన్స్,పాన్‌కార్డు, కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్యభీమా స్మార్టకార్డు, 6. భారతీయ పాస్‌పోర్టు, 7, ఫోటోతో కూడిన ఫించను పత్రం, 8, ఎంపి, ఎమ్మెల్యేలకు జారీచేసేగుర్తింపు కార్డు, 9, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్డు, 10, ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులకు కేంద్ర న్యాయ సాధికారిత మంత్రిత్వ శాఖ జారీచేసే యూనిక్ డిజిటల్ కార్డు.

# రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిలు




**తుంగతుర్తి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెంపటి, తుంగతుర్తి గ్రామాలకు చెందిన చిటుపాక సంధ్యారాణి, గుజ్జ నవ్యలు డిసెంబర్ 4,5,6 తేదీలలో నిజామాబాద్‌లో జరిగే 70వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారిణిలను ఆయా గ్రామాల క్రీడాకారులు, ్రకీ డా బి వ ా న ు ల ు అభినందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ 70వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ క్రీడా పోటీలకు తుంగతుర్తి మండల పరిధిలోని మన గ్రామాల నుండి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. విద్యతో పాటు క్రీడా అనుభవాన్ని కూడా పొందిన విద్యార్థినీలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబం నుంచి వచ్చిన వారు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మన జిల్లా, మండలానికి, మన గ్రామానికి మరింత పేరు తీసుకరావాలని వారికి తెలియజేశారు. తమ బిడ్డలు రా ష్ట్రస్థాయిలో ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలన్ని భక్తులతో పోటెత్తాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం నుంచి మహిళలు దీపాలను వెలిగించి ఈశ్వరుని అర్చించారు. సంవత్సరం మొత్తం దీపారాధన చేసిన ఫలితాన్ని పొందేలా 365 వత్తులతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# బీజేపీతోనే మాదిగ జాతికి న్యాయం జరుగుతుంది

## -ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ చేసే బాధ్యత నరేంద్ర మోడీ తీసుకున్నారు
## -మాదిగలందరూ బీజేపీకి అండగా ఉండి గెలిపించాలి: మందకృష్ణ మాదిగ



భువనగిరి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో తమ జాతికి 60 ఏళ్లుగా జరగని సామాజిక న్యాయం బీజేపీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరగబోతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జిల్లా పార్టీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 30 ఏళ్లుగా తాను జరుపుతున్న ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు కమిటీలు వేయడం కమిటీలు ఇచ్చిన నివేదికలను బుట్ట దాఖలు చేస్తూ మాదిగలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఎస్సీల న్యాయమైన వర్గీకరణ డిమాండ్‌ను పరిశీలించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణపై సానుకూలంగా స్పందించి మీ జాతికి బిజేపీ న్యాయం చేస్తుందని మామీ ఇచ్చి అక్కున చేర్చుకుని కమిటీని వేశారని అన్నారు. ఆయన నాయకత్వంలోనే తమ జాతికి న్యాయం జరుగుతుందని సంపూర్ణ విశ్వాసాన్ని మందకృష్ణ వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ జాతి అందరూ బీజేపీకి అండగా ఉండాలని నిర్ణయించుకుని జరుగుతున్న ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదు, ఎవరి రిజర్వేషన్‌లను తీసుకోవడం లేదు, జనాభా ప్రాతిపదికను తమకు దక్కాల్సిన రిజర్వేషన్‌లను మాత్రమే అడుగుతున్నామని కృష్ణ స్పష్టం చేశారు. పదేళ్ల బీజేపీ పరిపాలనను పరిశీలిస్తే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం బీజేపీలోనే జరుగుతుందని వివరించారు. వాజ్పాయ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన అనంతరం దళిత వర్గానికి చెందిన రామ్నాధ్ గోవింద్ వ్యక్తిని రాష్ట్రపతి చేశారు. అనంతరం ఆదివాసి వర్గానికి చెందిన మహిళ ముర్మును రాష్ట్రపతిని చేసి ఆ పార్టీలో సామాజిక న్యాయం ఈ విధంగా అమలవుతుందో స్పష్టమవుతుంది అని అన్నారు. బీజేపీ పార్టీ అంటే బ్రాహ్మణులు వైశ్యులకు సంబంధించినదని పేరు ఉన్నది కానీ ఆ పార్టీలో అన్ని వర్గాల వారు ఉన్నారన అన్నారు. కేసీఆర్ తన ప్రభుత్వంలో సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తన కాబినెట్‌లో అన్ని వర్గాలకు సమస్తమైన స్థానం కల్పించి సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి బీసీ సోదరులకు మంచి అవకాశం కల్పించాలని ఆ పార్టీలో జరుగుతున్న సామాజిక న్యాయానికి పార్టీ చేసిన బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ఇచ్చిన హామీ నిదర్శనం అన్నారు. విలేకరుల సమావేశంలో జాతీయ పార్టీ నాయకులు సత్య కృష్ణ, ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, వేముల అశోక్, రాష్ట్ర నాయకులు కృష్ణ ప్రసాద్, పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, పోతంశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు మందకృష్ణ మాదిగను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

## ఇంటింటికి బీఆర్ఎస నాయకులు ప్రచారం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో మండల కంఏద్రంతో పాటు మండలంలోని రాయికుంటపల్లి, మేడికుంటపల్లి, గిరిబోయినగూడెం గ్రామాలలో సోమవారం ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, ఎండి.బురాన్, సిరబోయిన నర్సింలు యాదవ్, ఎగ్గిడి కృష్ణ, పన్నాల నవీన్ రెడ్డి, అనంతుల జంగారెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, యాదయ్య, బోట్ల పాండు, సీసా రాములు, గంధమల్ల మధు, వీర నరసింహ, చిరంజీవి, బొట్ల ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ప్రజలందరూ పాటించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమవళిని మండల పరిధిలోని ప్రజలందరూ తప్పక పాటించాలని ఎస్సై డి.నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ దృష్ట్యా ముగింపుకు 48 గంటల ముందే 144 సెక్షన్ అమల్లోకి వస్తుందని, నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుండి నవంబర్ 30న పోలింగ్ ముగిసే వరకు వైన్ షాపులు, బెల్ట్ షాపులతో మద్యం అమ్మితే కేసులు పెడుతామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం లాంటివి చేయవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కడా ప్రచారం చేయడం, గుర్తులు, బ్యానర్లు ప్రదర్శించకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోమవారం మృతుడి పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంటట ఎంపీపీ అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి



అడ్డగూడూరు ప్రభాతవార్త:

నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ గెలుపును ఆకాంక్షిస్తూ సోమవారం ఆయన సతీమణి కమల మండలంలోని కోటమర్తి, డి.రేపాక గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ చైర్మన్ ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం శుక్లపక్షం సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు సతీసమేతంగా శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, చింతపండు శ్రీధర్, బిజ్జాల ఆంజనేయులు, చెన్న నర్సింగరావు, కటకం సంతోష్, చిప్ప సుదర్శన్, చేన్న బాల సిద్ధులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులో గల అతి పురాతమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు పేద మంత్రో చరణాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించారు. కళ్యాణం అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వేద బ్రాహ్మణులు అప్పల గోపాల శర్మ, ఆలయ నిర్వాహకులు పలుగుల శ్యాంసుందర్, పోతరాజు నరసింహులు, ఆలయ పురోహితులు తిరుక్కోవల్లూరు చక్రపాణి, రాజు, సంతోష్, ఎస్.సంతోష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి వంట పాత్రలు బహుకరించిన ఇమ్మడి బ్రదర్స్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంఓలని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి సంతోష్ చంద్రకాంత్ శివకాంత్‌లు సోమవారం వంట పాత్రలను బహుకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ.. దాతలు వంట పాత్రలు బహూకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగ బ్రహ్మం కుమార్, నవీన్, వినోద్, మల్లేష్, బొల్లారం రవి, ఉదయ్, కార్తీక్, వినోద్ పాల్గొన్నారు.



## వైభవంగా మాధవరాయుని కళ్యాణోత్సవం



తుర్కపల్లి, ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని మాధవారాయుని గుట్టపైన సోమవారం కీర్తక పౌర్ణమి వుభదినాన శ్రీ మాధవరాయుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూమిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాధవరాయుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, 2000 సంవత్సరాల చరిత్ర గల మాధవరాయుని దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట పోషమని పెంటయ్య, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సీత రాజు, ఆలయ చైర్మన్ మహాదేవుని శ్రీనివాస్, ఉపసర్పంచ్ సీత రాజు, ఆలయ చైర్మన్ మహాదేవుని బాలలింగం, మాజీ సర్పంచులు, హరి నాయక్ సీత నారాయణ, ఆలయ పూజారి జంగం చంద్రమౌళి, వార్డు మెంబర్లు, సిద్ధేంకి మహేష్, పగిడిపల్లి నరేష్, సుంకరి నగేషన, ఇటుకపల్లి మమత బాలశంకర్, గట్టు రఘుపతి, గట్టు నరసింగరావు, గట్టు అఖిల్, గందం నాగరాజు, సుంకరి బాలరాజు, జూకంటి శ్రీకాంత్, ఎరుకల శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణులు గొంగిడి సునీత గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్దులు, గొల్లపల్లి సాయి, మాదిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల కృష్ణ, సకినాల ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ఎమ్మెల్యే గొంగిడి కూతురు ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



ఎమ్మెల్యే కూతురు హర్షిత సోమవారం రాజాపేట మండలం బేగంపేటలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు హర్షిత కారు గుర్తుకు ఓటు వేయమని ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ మాట్లాడుతూ.. హర్షిత రాకతో ఇంటింటా ప్రచారం కావిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలతో పాటుగా మన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత పది సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఓటర్కు విన్నవిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హర్షిత ప్రచారంతో బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఊపునిచ్చి కారు గుర్తుకు ఎక్కువ శాతం మెజారిటీ వస్తుందన్నారు. సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి, మండల బీఆర్ఎస్ అధ్యక్షురాలు బాల లక్ష్మి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, నీల బాలకృష్ణ, లీగల బాలకిషన్, మంత్రాల సుమన్, సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, చిగురు గణేష్, నాగారం ప్రశాంత్, దేవనపల్లి గణేష్, గౌడెల్లి రాజేష్, కూతురు హరీష్, తోట సత్యలక్ష్మి, జగదీష్, అంబాభాయ్, దేవనపల్లి రాజు, ఎడ్ల అచ్చితానంద రెడ్డి, తోట సత్తయ్య, పెద్దల రమేష్, తోట శశి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ప్రచారం

**రాజాపేట ప్రభాతవార్త:** గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై సోమవారం ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎసన సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలులు పాల్గొన్నారు. రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎలక్ట్రానిక్ ఈవీఎం ద్వారా ఓటింగ్ చేసే విధానాన్ని ప్రజలకు వివరిస్తూ గడప గడప ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ నేత, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, రాసూరి నర్సయ్య, ఆలేరు నియోజకవర్గం స్వామి, దొంకెన మహేందర్, బింగి నగేష్, ఆడెపు బాబు, శంకర్, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాన్ చేయండి... వివరాలు తెలుసుకోండి


ఓటర్ స్లిప్‌లో ముందు క్యూ ఆర్ కోడ్ వెనుక గూగుల్ మ్యాప్

*చిట్యాలరూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త:*



పోలింగ్ తేది సమీపిస్తున్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. అందులో భాగంగా జిల్లా అధికారులు ఓటరు స్లిప్పులు, ఎపిక్ కార్డులు పంపిణీ ముమ్మరం చేశారు. ఓటరు చీటీలను బిఎల్ఓలు ఇంటింటా తిరుగుతూ ఓటును

**ఓటరు గుర్తింపు వివరాలతో స్లిప్పులు...**



గతంలో ఓటరు స్లిప్పుపై ఓటరు పేరు, చిరునామా, ఓటరు సంఖ్య పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ, సమయం, హెల్ప్‌లైన్ నెంబర్ వలు సూచనలతో పూర్తి వివరాలునమోదు చేశారు. దీంతో పోలింగ్ రోజు ఓటర్లు సులువుగా కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఉంటుంది. గతంలో వాటిని పార్టీల వారే ముద్రించి పంపిణీ చేసేవారు. అయితే ప్రచారం ముగిసినా తర్వాత పోల్ స్లిప్పులు పంపిణీ పేరుతో గుట్టుచప్పుడు కాకుండా ఆయా పార్టీల శ్రేణులు ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలుసుకున్న ఎన్నికల సంఘం వీటిని నివారించేందుకు గత ఎన్నికల నుండి అధికారికంగానే పంపిణీ చేస్తున్నారు.

**పోలింగ్ కేంద్రం అడ్రస్ తెలిపేలా మ్యాప్....**

గతంలో ఓటరు పోల్ స్లిప్‌లో కేవలం ఓటరు ఫోటో, వివరాలు మాత్రమే ఉండేవి ఈసారి ఎన్నికల నూతన విధానంలో ఓటరు పోల్ స్లిప్‌లను రూపొందించారు. ఫోటో స్థానంలో క్యూఆర్ రోడ్ ఉంది. పోలింగ్‌తేదీ, పోలింగ్ ప్రారంభం, ముగింపు సమయం, పేరు, ఓటరు గుర్తింపు కార్డు నెంబరు, గ్రామం పోలింగ్ కేంద్రం,టోల్‌ఫ్రీ నెంబర్ ముద్రించారు. దానివెనుక వైపు పోలింగ్ కేంద్రానికి సులువుగా చేరేందుకు గూగుల్ మ్యాప్ ప్రింట్ చేశారు. బిఎల్ఓలు ఇళ్లకు వెళ్ళిన సమయంలో ఎవరైనా తాళం వేసి ఉంటే అలాంటి వారికి పోలింగ్ రోజున బూత్‌లెవల్ అధికారులు హెల్ప్‌లైన్ చెబుతుండటంతో ఇచ్చి సంతకాలు తీసుకుంటూన్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకెళితేనే ఓటు వేసేందుకు అధికారులు అనుమతిస్తారు.

## పథకాలు కొనసాగాలన్న, అభివృద్ధి జరగాలన్న బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

-బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్

మోత్కూరు ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్న కారు గుర్తుకు ఓటు వేసి తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ కోరారు. సోమవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు భారీ జన సమీకరణతో రోడ్ షో నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో కోలాటాలతో డప్పు సప్పులతో ఘనంగా స్వాగతించారు. కనివిని ఎరుగని రీతిలో జరిగిన భారీ రోడ్ షోలో భారీ సంఖ్యలో మహిళలు, రైతులు, ఓటర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన అనేక సంక్షేమ పథకాలు చేపట్టి తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. మోత్కూర్ మండలాన్ని మోత్కూర్ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నిర్వహించి మున్సిపాలిటీ కేంద్రంలో నూతన మున్సిపల్ కార్యాలయం, దోభీ ఘాట్లు నిర్మించామని, రైతులకు సంక్షేమ



పథకాలు చేపట్టి రూ.10వేల నుండి రూ.15వేలు రైతుబంధుగా పెంచుతున్నామని, రూ.1100 ఉన్న గ్యాస్ ధరను రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందించనున్నామని, మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున ఉచితంగా అందిస్తూ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం మంజూరు చేస్తామని ఆయన అన్నారు. అనుభం లేని కొత్త నాయకులతో కాంగ్రెసన పార్టీ అన్ని ఉచితంగా అందిస్తామని, ఉచిత హామీలు ఇస్తూ ప్రజలను మోసగించడానికి సిద్ధపడ్డారని, రైతులు, మహిళలు ఆలోచించి తమ కంట్లో తన వేలు పొడుచుకునే విధంగా తప్పుడు సంకేతాలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటో వేయవద్దని ఆయన పలికారు. పది సంవత్సరాలుగా రైతుల కష్టసుఖాలు తెలిసిన ఈ ప్రభుత్వం అభివృద్ధి కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని, తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచల రామకృష్ణుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని, రైతుల జీవితాలు రోడ్డున పడతాయని ఆయన విమర్శించారు. ఉచితంగా 24 గంటలు ఇచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి గాదరి కిషోర్ కుమార్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా జిల్లా నాయకురాలు సెంటాన్స్ విజయ, జబర్దస్త్ కార్తికేయ, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మెఘా రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, బి.కళ్యాణ్, చక్రవర్తి, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ధర్మేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణితం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీ నరసింహా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ బయన్ పిచ్చయ్య, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, దబ్బెటి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి రుద్ర కవచం బహూకరణ

మోత్కూరు ప్రభాతవార్త:

సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామివారికి మీనాక్షి మొబైల్స్ నిర్వాహకులు గుజ్జ అశ్విని నరేశ్ దంపతులు రుద్ర కవచాన్ని బహూకరించారు. భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి, సోమవారం పురస్కరించుకుని భక్తులు గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన గుజ్జ అశ్విని నరేశ్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, మొరిగాల రాజయ్య, బయ్యని రాజు, మొరిగాల శ్రీను, కోల శ్రీనివాస్, కోమటి మత్స్యగిరి, కోమటి జనార్దన్, బీసు యాదగిరి, పట్టూరి అంజయ్య, బందేల రవి, రంగయ్య, శ్రీనాథ్, గుజ్జ సత్యనారాయణ, కాంబోజు మహేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు నోటికాడ బుక్క ఎత్తగొట్టిన కాంగ్రెస్

## -రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ బహిర్గతం
## -బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సట్టు తిరుమలేశ

రాజాపేట ప్రభాతవార్త:



రైతుబంధును నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఇచ్చిన ఫిర్యాదుతో రైతుల నోటి బుక్కను ఎత్తగొట్టి కాంగ్రెస్ పార్టీ గర్వంగా చెప్పుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. సోమవారం రాజాపేటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లబొల్లి కాంగ్రెస్ రైతులపై అసలు రంగు బయటపడిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రద్దు చేస్తారని తెలిపారు. ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రైతుల ఖాతాలోకి రైతుబంధు డబ్బులను జమ చేస్తారని భరోసా ఇచ్చారు. రైతులకు 24 గంటల కరెంటు వద్దని, మూడు గంటలు సరిపోతుందని ఇప్పటికే ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ రైతుబంధును ఆపి వేయించడం ఎంతవరకు న్యాయమన్నారు. రైతులందరూ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తారని, అక్కతో కాంగ్రెసన పార్టీ ఈ విధంగా రైతులను ఇబ్బంది పెట్టడం న్యాయం కాదని ఆయన కోరారు. రైతుల కుటుంబాలు, పెన్షన్ దారుల కుటుంబాలు, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్క కుటుంబము బాధ్యతగా కారు గుర్తుకు ఓటు వేసి ప్రజల ప్రభుత్వాన్ని గెలిపించు కోవాలని తిరుమలేశా కోరారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించు కోవాలని అన్నారు. రైతుబంధు పొందే వారిలో కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు లేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ప్రతినిధులు, రైతులు, పెద్దలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతునికి నివాళులు అర్పించిన మనోజ్

నార్కట్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి యాదయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా సోమవారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ మతదేహానికి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కలిగించారు.

# రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రామనామ భజన

రాజాపేట ప్రభాతవార్త:



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేకర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఊట్కూరి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీక పున్నమి నిర్వహణ, ప్రసాద ధాత మంచాల భద్రయ్య కవిత, రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాశెట్టి విష్ణు స్వప్న దంపతులు వారి కుటుంబ సభ్యులు సాత్విక్ శ్వేతన్, సాయి శ్వేతన్, యాదమ్మ, వెంకటయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. కార్తీక పున్నమి సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. దీపాల మెటీరియల్‌ను నాళ్ల శేఖర్ పద్మ దంపతులు అందజేశారు.

# మండలంలో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త



మండల పరిధి మర్రిగూడెం, పుల్లూరు శివాలయాల్లో, మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం సాయంత్రం, సోమవారం తెల్లవారుజాము నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీమాసోత్సవాలలో భాగంగా కార్తిక మాసంలోని కార్తికపౌర్ణమి శివుడికి ఎంతో ఇష్టమైన రోజు సోమవారం రావడంతో తెల్లవారు జామునే మండలంలో శివుని ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. మహిళలు తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి మండల కేంద్రం, మర్రిగూడెం శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరున్ని దర్శించుకున్నారు. గార్ల, మర్రిగూడెం, పుల్లూరు శివుని ఆలయంలో ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుడిని పూలమాలలు, పట్టు వస్త్రాలతో వైభవంగా అలంకరించి గోత్రనామార్చాన, రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భవానిసమేత రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సరణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయం ఆవరణంలో మట్టిదీపాలలో వత్తులు వేసి శివలింగాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్సవం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్థికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాద్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహవిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని పండితులు అంటారని అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా బిఅర్ఎస్ ప్రభుత్వం

## -బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 27 ప్రభాతవార్త



సిఎం కెసిఅర్ నేతృత్వంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని రైల్వేట్రాక్ సమీపంలోని లారీ అసోసియేషన్ వద్ద యాజమానులు, డ్రైవర్లు, క్లీనర్లను కలుసుకొని బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. బిఅర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్‌పాష, ప్రధానకార్యదర్శి రవీంద్రరావు, కోశాధికారి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శి మహిమూద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, నారాయణరెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణ ం ఆదివారం రాత్రి భక్తుల నామస్మరణాలతో ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తిక పౌర్ణమి పర్వధినం సందర్భంగా తెల్లవారు జామున 4గంటలకు అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ స్వామివారికి ఆలయ ఆవరణంలోని కోనేటి గంగాజలంతో అభిషేకించి ప్రత్యేక అబిషేకాలు భక్తులతో జరిపించారు. అభిషేకాలు, గోత్రనామార్చాన చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతులను అలంకరించారు. రాత్రి కళ్యాణమండపంలో కళ్యాణతంతులో దంపతులు పీటలమీద కూర్చోగా వేదపండితులు, ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్‌కుమార్ శర్మ, రామాయణం రామాచార్యులుస్వామి సన్నాయి వాయిద్యాల నడుమ వేదమంత్రాలు ఉచ్చరించరించగా కన్నుల పండుగగా కళ్యాణ తంతు జరిపించారు. హర హర మహదేవ శంభోశంకర అంటు భక్తులు నామస్మరణం జపించారు. ఈకార్యక్రమంలో టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే

## -మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు -మండలంలో శ్రీధర్‌బాబుకు జన నీరాజనం

**మల్హర్‌రావు, నవంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధం ్బాబు అన్నారు. సోమవారం మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లి, పెద్దతూండ్ల, శాత్రజ్‌పల్లి, చిన్నతూండ్ల, తాడిచర్ల గ్రామాలలో మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్ర ఆడపడచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6గ్యారంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు ఇస్తామని, మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ.2,500, 400లకే గ్యాస్ సిలీండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసాగా రూ.2లక్షల రుణమాఫీ, ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, గృహజ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లులేని వారికి ఇంటి స్థలం, 5లక్షలు, ఉద్యమకారులకు 200గజాల ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు వితంతులకు రూ.4,000 నెలవారీ ఫించన్, రూ.10లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈపథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు.

-చిన్న కాళేశ్వరాన్ని చిన్న చూపు చూస్తున్నారు..

కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆప్రాజెక్టను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**-రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించిన**



**పార్టీ కాంగ్రెస్**

విద్యుత్ సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్‌బాబు అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసిఆర్ చెప్పుకోవడానికి పథకాలు ఏమీలేక కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార జియింట్ సెక్రటరీ రమ్యారావు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్‌లు ఒన్న తిరుపతి రావు, బొమ్మ రమేష్ రెడ్డి, నాయకులు మందల రాహూల్, బొబ్బిలి రాజు, మేనం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పుట్ట మధు గెలుపొందాలని కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

## -స్వామి వారిని వేడుకున్న బిఆర్ఎస్ నాయకురాలు రత్న సౌజన్యరెడ్డి

**కాటారం(కాళేశ్వరం), నవంబర్ 27, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా కాళేశ్వరం ఆలయం లో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక సోమవారం పర్వదినాన కాళేశ్వరంలోని త్రివేణి సంఘమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయంలో పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పట్టు మధూకర్ భారీ మెజార్టీతో గెలువాలని, అదేవిధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వేడుకున్నట్లు ప్రకటించారు.

# పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

## -యామన్‌పల్లిలో ర్యాలీ నిర్వహించిన సోమ శాంత కుమార్

**మహాముత్తారం, నవంబర్ 27, ప్రభాతవార్త**

పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాలని పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ మ్యానిఫేస్టోను క్లుప్తంగా వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ గుండెపోటుతో మృతి

## -నివాళులర్పించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**కాటారం, నవంబర్ 27, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని మాజీ సింగిల్ విండో ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు జాగరి పెంటయ్య సోమవారం తెల్లవారు జామిన గుండెపోటుతో మరణించారు. కాగా పెంటయ్య మృతదేహనికి ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో కమిటీ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ కండువా వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల నారాయణ రెడ్డి మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, నాయకులు గుడిపాటి రమేష్ రెడ్డి, రాజు నాయక్, శనిగరం ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన కాళేశ్వర క్షేత్రం

## -జనసంద్రమై కార్తీక శోభను సంతరించుకున్న కాళేశ్వరం
## -భారీగా తరలి వచ్చిన భక్తజనం
## -అధ్యాత్మికతతో పరిఢవిల్లిన కాళేశ్వరం



**కాటారం (కాళేశ్వరం), నవంబర్ 27, ప్రభాతవార్త**

శివకేశవులకు ప్రతీపాత్రమైన కార్తీక పౌర్ణమి సోమవారం రావడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తజనంతో కిక్కిరిసి పోయింది. వేకువ జామునుండే భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చి ప్రతివేణీ సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలను ఆచరించి పరమశివున్ని దర్శించుకొని పులకించి పోయారు. ఎన్నడూ లేనివిధంగా భక్తులు అంచనాలకు మించి కాళేశ్వరంకు తరలి వచ్చారు. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రాలైన మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌తో



పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శివసత్తులు గోదావరి నదిలో సైకత లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పూనకాలతో తులతూగారు. ఉసిరి చెట్లకింద మహిళలు కార్తీక దీపాలను, లక్షవత్తులను, పిండి ప్రమీదలతో దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. త్రివేణీ సంగమ తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై పంచరత్న హరతులలో భాగంగా మంగళహరతిని ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ ఎస్.మహేష్, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, వేదపండితులు కృష్ణమూర్తి, ప్రశాంత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాట్‌సర్క్యూట్

**చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోనిజోజిపేట నారాయణతండా గ్రామంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గత కొంత కాలంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయన్నారు. వాటిని సరిచేయాలని అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోలేదన్నారు. ఇదే క్రమంలో వరికోత యంత్రం తాకడం వల్ల షాట్‌సర్క్యూట్ జరిగిందన్నారు. దీంతో గ్రామానికి చెందిన పసమూరి శోభన్‌బాబు ఇంటితో పాటు గ్రామంలోని పలువురి ఇండ్లలో షాట్‌సర్క్యూట్ జరిగి ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయన్నారు. అధికారులు స్పందించి వ్రేలాడుతున్న తీగలను సరిచేయాలని లేనిపక్షంలో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారన్నారు.

# ఎన్నికల వేళ అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**- వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఎన్నికల వేళ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను ప్రశాంతంగా ముగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా అధికారులకు సూచించారు. గురువారం రోజున జరగబోయే శాసన సభ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకుగాను పోలీసులు నిర్వర్తించాల్సిన విధులపై వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులతో వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల రోజున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును



వినియోగించుకునేందుకు ప్రతిష్ఠాత్మకమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యంగా పోలీస్ అధికారులు ఎన్నికల సామాగ్రిని స్ట్రాంగ్ రూంల నుండి ఎన్నికల కేంద్రంలోనికి తరలించడంతో పాటు ఎన్నికల అనంతరం ఎన్నికల సామాగ్రి తిరిగి స్ట్రాంగ్ రూంలకు సక్రమంగా చేర్చే వరకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకుగాను పోలీస్ అధికారులు ఎన్నికలు జరిగే ప్రదేశాల్లో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని, ప్రధానంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించి వారిపై నజర్ పెట్టడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని. అలాగే ఓటర్లను ప్రలోభపెట్టేవారిపై నిఘా పెట్టాలని, ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లుగా గుర్తిస్తే వాటి సాక్ష్యాధారాలతో సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినట్లుగా నిర్ధారణ జరిగితే తక్షణమే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారీ, సీతారాం, అదనపు డీసీపీ రాగ్యానాయక్‌తో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేటితో ప్రచారానికి స్వస్తి

**-గెలుపుపై ఎవరి ధీమా వారిదే**

**-పరకాలలో త్రిముఖ పోటీ**

**-ఓట్ల సర్వేలో మునిగిన నేతలు**

(పరకాల-ప్రభాతవార్త)

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రంతో ముగియనుంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఆయా పార్టీల అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా బిజిబిజీగా గడిపారు. గెలుపే లక్ష్యంగా పార్టీలు ఎన్నికల ప్రచారంలో తమదైన శైలిలో ఓటర్లను ఆకర్షించాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఇన్ని రోజులు ప్రచారంలో బిజిబిజీగా కడిపిన నాయకులు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ రేవూరి ప్రకాష్ రెడ్డి, బిజెపి నుండి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు బరిలో ఉండగా, వీరి మద్యే త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి కింది స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వెన్నంటే అండగా ప్రచారంలో సహకరించడంతో ఆయన గెలుపు దాదాపు ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి బరితో నిలిచిన రేవూరి ప్రకాష్ రెడ్డి సైతం నియోజకవర్గం పరిధిలో సుడిగాలి పర్యటనలు చేసినప్పటికీ కాంగ్రెస్ క్యాడర్ అంతంత మాత్రంగానే ఉండడంతో ప్రచారంలో కాస్త వెనుకంజలోనే ఉండిపోయారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకుపైనే గెలుస్తామనే ధీమాతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ తనదైన శైలిలో ప్రచారంలో పాల్గొంటూ ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అయితే ఆయా పార్టీల అభ్యర్థులు మాత్రం ఓటర్లు తమవైపు ఉన్నారని, ఈసారి గెలుపు తమదేనంటే ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారం ముగుస్తుండడంతో నేతలంతా ఓట్ల సర్వేపై పడ్డారు. తమ పార్టీకి అనుకూలమైన గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలపై లెక్కలు వేసుకుంటూ మెజార్టీపై ఆశలు పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనా పరకాల అసెంబ్లీ ఎన్నికల్లో బరితో నిలిచిన ప్రధాన పార్టీ అభ్యర్థులను ఓటర్లు ఎవరివైపు నిలుస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం

**-కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం**

**-బిజెపి,కాంగ్రెస్‌లకు ఓట్లడిగే హక్కు లేదు**

**-చల్లా గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు**

**-పరకాలలో బిఆర్ఎస్ హాట్రిక్స్ పక్కా**

**-ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి**

పరకాల, నవంబర్ 27, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పరకాల పట్టణంలోని 4, 19, 22 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణ మహిళలు జ్యోతికి మంగళ హారతులతో డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ ముఖాలు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తాయని, ఆయా పార్టీల నేతలకు ప్రజలను ఓట్లడిగే హక్కు లేదని అన్నారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలుపుతూ జరగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో పూర్తి అవగాహన ఉన్న ధర్మారెడ్డిని మళ్లీ గెలిపిస్తేనే మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుల బతుకులు



ఆగమవుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులు 24 గంటల కరెంట్‌తో మంచిగా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని ఎత్తేస్తమంటున్నారని, మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకువచ్చి రైతులను, ప్రజలను ఆఫీసుల చుట్టే తిప్పుతారని మండిపడ్డారు. మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని బాలునాయక్‌తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు నెంబర్ భూక్య నారంగి సందీప్, కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు



మునావత్ నర్సింహానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, సర్పంచ్ బానోతు జగన్, ఎంపిటిసి భూక్య గోవింద్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వెంకన్న, ఉప సర్పంచ్ రూప్‌సింగ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ లోని శ్రీలక్ష్మిగణపతి దేవాలయం లో కార్తీక పౌర్ణమి కావడంతో వేకుజామున భక్తులు ఆలయానికి చేరుకొని శివనామస్మరణలతో శివుడికి పూజలు ప్రార్థనలు అభిషే కాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ విధులు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాద వితరణ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జెఎన్ఎస్ స్టేడియంలో ఖోఖో వరంగల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రభాతవార్త- సుబేదారి:

హనుకొండ జెఎన్ఎస్ గ్రౌండ్‌లో సోమవారం వరంగల్ జిల్లా



జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికకు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన బాలబాలికలను వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఖోఖో ప్రెసిడెంట్ మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, జాతీయ జట్టులో స్థానం సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అసోసియేషన్ సెక్రటరి శ్యాంప్రసాద్, అసోసియేషన్ బాధ్యతలు పీటీలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు చేయాలి

ప్రభాతవార్త- సుబేదారి:

పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి సిక్తపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఏనుమాముల మార్కెట్ వద్ద కౌంటింగ్ కేంద్రం, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్ మీడియా సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట భద్రత కల్పించాలని అన్నారు. సజావుగా ఎన్నికలు నఈవీఎంత్రాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి రిసెప్షన్ కేంద్రానికి తరలించే సమయంలో అవసరమైన మేర ఎస్కార్ట్ కల్పించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, ఆర్డీవోలు రమేష్, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# పోలింగ్ శాతం పెంచే దిశలో అధికారుల చర్యలు

## బ్యాలెట్ టు వీవీప్యాట్

(పరకాల-ప్రభాతవార్త)

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును మెజార్టీ ప్రజలు వినియోగించుకోవాలని ఇటు అధికారులు అటు నాయకులు అవగాహన కల్పిస్తున్నారు. ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసిన చేతులే నేడు ఈవీఎం ద్వారా ఓటు వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఎవరికి ఓటు వేశామో వీవీప్యాట్‌లో కనపడుతుండడంతో, ట్యాంపరింగ్‌కు అవకాశమే లేదంటూన్నారు. ఈవీఎంలలో పార్టీల గుర్తుల సైజు పెద్దగా చేయడంతో పాటు అభ్యర్థి ఫోటో, వీవీప్యాట్ ఓట్లను సైతం లెక్కిస్తే మరింత జవాబు దారితనం పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలింగ్ శాతం పెంచేందుకు కసరత్తు.....**

శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా అధికారులతో పాలు, ఆయా పార్టీల నాయకులు సైతం కృషి చేస్తున్నారు. ఒక్కో



వీధిలోని ఓటర్ల జాబితా, అదే వీధికి చెందిన పార్టీల నాయకులకు అందజేసి. పోలింగ్ శాతం పెంచే బాధ్యత అప్పగిస్తున్నారు. దీంతో ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఓటు దేసేందుకు రప్పించేందుకు మంతనాలు ప్రారంభించారు.

**సరిహద్దులో చెక్ పోస్టు.......**

పరకాల నియోజకవర్గం సరిహద్దు ప్రాంతం నడికూడ, మాం దారిపేట వద్ద సర్వేలాన్స్ స్టాటస్టిక్ టీం ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు వాహన తనిఖీలు నిర్వహిస్తూ, మద్యం రవాణాకు చెక్ పెడుతున్నారు.

**నిరంతరం నిఘా...మొబైల్ టీం....**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ టీం నిరంతరం సంచరిస్తూ, ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తున్న వారిపై చర్యలకు సిఫార్సు చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలకు సంబంధించిన శిలా ఫలకాల నుంచి మొదలు, ఆయా పార్టీల నాయకులు విగ్రహాల వరకు ప్రజ లను ప్రభావితం చేయకుండా చర్యలు చేపడుతున్నారు.

**దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం....**

ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ర్యాంప్ ఏర్పాటు దగ్గర నుంచి విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించారు. దివ్యాంగులు అందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. దివ్యాంగులను ఇంటి నుంచి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు.




# దివ్యాంగుల కోసం ఏర్పాట్లు పూర్తి

**-నియోజకవర్గంలో 5253 మంది దివ్యాంగులు**

**-పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు,వీల్ చైర్లు**

**-రవాణా సౌకర్యం**

(పరకాల-ప్రభాతవార్త)



ఎన్నికల్లో దివ్యాంగులు ఓటు వేసేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. దివ్యాంగులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకొ నేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, గీసు కొండ, సంగెం, ఆత్మకూర్, దామెర, ఖీలా వరంగల్ మండలాల్లోని అన్ని పోలీంగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లను ఏర్పాటు చేశారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగుల ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దివ్యాంగులు ఓటు వినియో గించు కోవడంపై అధికారులు మండల స్థాయిలో, తహసిల్ధార్ గ్రామస్థాయిలో ప్రజలకు ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన కల్పించారు.

**నియోజకవర్గంలో మొత్తం 5253 మంది......**

నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 5253 మంది దివ్యాంగులు ఓటరుగా నమోదై ఉన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం క్షేత్రస్థాయి పరిశీలన చేసి 239 పోలీంగ్ కేంద్రాలకు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులను పోలింగ్ కేంద్రం తీసుకువచ్చి ఓటు వినియోగించుకున్న అనంతరం స్వస్థలానికి వెళ్లేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించనున్నారు. పోలింగ్ స్టేషన్ వారిగా దివ్యాంగుల కోసం ఆటోలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# పోలింగ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

**మొదటి పేజి తరువాయి :**

. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటర్ గుర్తింపుకార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రి బ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్ట ర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులతో సమావేశమై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వ హణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్



అధికారి సైలెన్స్ పీరియడ్‌లో పాటించా ల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతి నిధులకు, అభ్యర్థులకు సమాచారం అందిం చాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టు దిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవిఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయా లని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఓలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖేడే, కృష్ణవేణి, ఆర్డీఓ వాసుచంద్ర, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారా యణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి అవినీతి పార్టీలు

**-అస్సాం సీఎం హిమ్మంత బిశ్వా శర్మ**

సంగెం, ప్రభాతవార్త

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి అవినీతి పార్టీలు అని అస్సం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల నియోజకవర్గం నుండి బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డా॥కాళి ప్రసాద్ రావు తరుపున పరకాల నియోజకవర్గానికి సోమవారం రోజున ప్రచారం చేయడానికి అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ పరకాల నియోజకవర్గంలో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా సంగెం మండంలో చేపట్టిన రోడ్ షోలో పాల్గొన్నారు. సంగెం మండలానికి అస్సాం ముఖ్యమంత్రి హిమ్మంత బిశ్వ శర్మ రాకతో మండలంలోని ఆయా గ్రామాల మహిళలు భారీ ఎత్తున బోనాలు ఎత్తుకొని నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకుతూ ఆయన వెంట మండల కేంద్రంలోని అంబేద్కర్, గాంధీ సెంటర్ వరకు పూల వర్షం కురిపిస్తూ ఆయన వెంట నడిచారు. అనంతరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో సిఎం బిశ్వశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాంగ్రెస్, బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒకే నాణానికి రెండు బొమ్మలాంటి ఆరితేరిన అవినీతి పార్టీలు అని అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజేపి తన వంతు కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అధిక నిధులు కేటాయించారని ఈ నిధులను కేసీఆర్ తన నిధులగా మళ్లీంచుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టే అభివృద్ధి చేస్తుందని బిజేపి పార్టీ ఎలాంటి నిధులు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తెలంగాణాలో టిఆర్ఎస్



(భ్రష్టచారు) రాక్షస సవతి అని కాంగ్రెస్ అంటే కరుప్షన్ అని అంటూ మండిపడ్డారు. బిజేపి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బిసినే చేస్తామని మోడీ నాయకత్వంలో తెలంగాణా అభివృద్ధి కోసం చేస్తున్న యుద్ధంలో బిజేపికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. తెలంగాణాలో బిజేపి అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, బిజేపి మెనిఫేస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 54సం॥లు అని నాకు కూడా 54సం॥లు అని తనకి పెళ్లై పిల్లలు కూడా ఉన్నారని కాని రాహుల్ గాంధీ జీవితాంతం యువ నేతగానే ఉంటాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో 6గ్యారంటీల పథకాలకు అక్కడ దిక్కులేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని ఒకసారి కర్ణాటకలో అమలు చేసిన పథకాలను తెలంగాణ ప్రజలు చూసి రావాలని తెలిపారు. అయోధ్యలో రామమందిరం పూర్తి అయిన సందర్భంగా రాబోయే నూతన సంవత్సరంలో జనవరిలో రామమందిరం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరిని ఉచితంగా తీసుకెళ్తామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీ రుణాలు పుట్టిన ప్రతి బిడ్డకు రెండు లక్షల ఫిక్స్ డిపాజిట్‌లు చేస్తామని అన్నారు. సంగెం గీసుగొండ మధ్యలో ఉన్నా టెక్స్‌టెల్ పార్క్‌లో స్థానికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ఉద్యోగం కల్పించలేదని బిజేపి అధికారంలోకి రాగానే టెక్స్‌టైల్ పార్క్‌లో ప్రతి నిరుద్యోగ యువతి, యువకులకు సంపూర్ణంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం బిజేపితో నే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ నన్ను అధిక మెజార్టీతో గెలిపించి మీ సేవకునిగా మార్చుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే దీరాజ్, గోవా ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా॥ విజయ్ చందర్ రెడ్డి, డా॥సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు కుమార స్వామి యాదవ్, వరంగల్ జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ రావు, మండల నాయకులు శేషాద్రి, ఎండా రహ్మాతుల్లా ,జే .చేరాలు, కొత్తగూడెం మాజీ సర్పంచ్ వి.సురేష్ బాబు, ఆశాల పల్లి మాజీ ఎంపీటీసీ యాదగిరి రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చూసి ఆశీర్వదించండి : పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, నవంబర్ 27 ప్రభాతవార్త

జుప్రజలు ఆగం కావొద్దని, ఆలోచించి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు గ్రామంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల క్రితం ప్రస్తుతం జరిగిన అభివృద్ధిని ఓటర్లు సరిపోల్చుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన దళిత, బిసి బందు, గృహలక్ష్మీ పథకాలు అర్హులకు అందిస్తామన్నారు. మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసైన్డ్ లబ్దిదారులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు, రెండు పడకల ఇండ్లు, ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే బిఆర్ఎస్ లక్ష్యమన్నారు. బడుగు, బలహీన వర్గాల పేదలు సిఎం కేసిఆర్ వెంటే ఉన్నారన్నారు. సౌభాగ్య లక్ష్మీ పేరుతో అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవ భృతి ఇస్తామన్నారు. ఆసరా పెన్షన్లను నెలకు రూ.5 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. నిరుపేదలందరికీ రేషన్ కార్డుపై సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. సిఎం కేసిఆర్ కన్నతండ్రిలా ఆలోచించి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోవాలన్నారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందరికి అందుబాటులో ఉండి అందరి సమ్యలను తన సమస్యగా భావించి సమస్యల పరిష్కరించే వ్యక్తినన్నారు. ఈ నెల 30న మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, రాచమల్ల శ్రీనివాసులు, గాదె కవిత నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, నారగోని మహేష్, దస్తగిరి, ఎలుగల నరేందర్, ఎండి. మోహిన్, కానుల రఘునందన్‌గౌడ్, పిట్టల శ్యామల శ్రీనివాస్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, గణేష్, నర్సింహారెడ్డి, మస్తాన్ తదితరులున్నారు. అదే విధంగా కొండమడుగులో నిర్వహించిన సభల్లో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బత్తుల శ్రీనివాస్, చిన్నగల్ల అశోక్, శివగల్ల ఇస్తారి, కడెం చంద్రశేఖర్, వంజాల రమేష్‌గౌడ్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, దేశం శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, కడెం సాయిలు, జల్లి అంజయ్య, చెరుకు భాస్కర్‌గౌడ్, గాండ్ల బాలరాజు, మొలగారం పాండు, బండమీది బాల నర్సింహాగౌడ్, భాస్కర్, కుమార్, కందుల సూర్యప్రకాష్‌గౌడ్, పందుల రవితేజ, జీడిమడ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండలోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్, యాదాద్రి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన వందలాది మంది భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్లాపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాచకొండ శివాలయంలో రాచప్ప సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్, గౌరవ అధ్యక్షులు ముత్యాల చంద్రయ్య, కేశెట్టి దశరథ, గుంటోజు చంద్రశేఖర్, నిమ్మల గణేష్, నల్లబోతు భారతమ్మ, మారయ్య, బీమనగోని మారయ్య తదితరులున్నారు.

## అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 27 ప్రభాతవార్త

నవంబర్ 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు,పార్టీలు సహకరించాలని ఎన్నికల నోడల్ అధికారి,అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ సోమవారం నిర్వహించారు.పొట్టిశ్రీరాములు సెంటర్‌నుండి ఇందిరా సెంటర్ వరకు స్థానిక పోలీస్‌సిబ్బంది,పారామిలటరీ సిబ్బంది కవాతు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా నియోజకవర్గ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటువేసే విధంగా చట్టప్రకారం అన్ని చర్యలు,బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికలవేళ మత,కుల,వర్గ ద్వేషాలను రెచ్చగొట్టి హింస చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ముఖ్యంగా చదువుకోనే యువకులు క్షణికావేశాలతో రాజకీయ పార్టీల ఘర్షణలో పాల్గొని తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.సంఘ వ్యతిరేక శక్తులకు ఎవరు సహకారం అందించకూడదని,అలాంటి వారిపట్ల జాగ్రత్త అవసరమని,అనుమానితుల వివరాలు తెలియజేస్తే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ ప్రకాష్,సిఐ రామలింగారెడ్డి,నియోజకవర్గ ఎస్ఐలు,ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు,పారాసిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అబ్జర్వర్



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని పలు సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అబ్జర్వర్ విపల్ కుమార్ అధికారి జినుకాల శ్యాంసుందర్‌లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని వాసాలమర్రి గంధమల్ల మాదాపూర్ గ్రామాల్లోని సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం వాసాలమర్రిలోని ఇంటర్ జిల్లా బార్డర్ చెక్పోస్టును పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఎన్నికలు సజావుగా జరగడానికి అధికారులు, పోలీసులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేందర్ గౌడ్, పోలీసులు పాల్గొన్నారు.

# నేటి నుండి డోర్ టు డోర్ క్యాంపెయిన్ తప్ప ఎటువంటి ప్రచారం చేయరాదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను సందర్భంగా పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు,పోలింగ్ రోజున ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా ఎస్.పి..అపూర్వ రావుతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్ లో డోర్ టు డోర్ తప్ప ఎటువంటి ప్రచారం చేయరాదని తెలిపారు.నేడు సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమలులో వుంటుందని,5 గురు కంటే ఎక్కువ మంది గుమి కూడడం కానీ,ప్రచారం కానీ చేయరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభలు, సమావేశాలు, మైక్ ప్రచారం నిర్వహించ వద్దని తెలిపారు. జిల్లాలో 14,64,080 ఓటర్లు ఉన్నారని, పురుష ఓటర్లు 726169 మంది, 737789 మంది మహిళా ఓటర్ లు,122మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని తెలిపారు.543 మంది సర్వీస్ ఓటర్ లు ఉన్నారని,18-19 వయస్సు మధ్య 60840 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50 కోట్ల 32 లక్షల విలువ గల నగదు,మద్యం,డ్రగ్స్,విలువైన ఆభరణాలు, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు.

జిల్లా

గ్రీవెన్స్ కమిటీ ద్వారా నగదు,ఇతర వస్తువులు స్వాదీనం చేసుకున్న 261 కేసులకు సంబంధించి 261 కేసులను పరిశీలించి 34 కోట్ల 39 లక్షల 63 వేల నగదు రిలీజ్ చేసినట్లు వెల్లడించారు.జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,రిటర్నింగ్ అధికారి కార్యాలయంలలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ రోజు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి వెబ్ క్యా స్టింగ్,వాహనాల ను జి.పి.ఎస్ ద్వారా పర్యవేక్షణ,కమ్యూనికేషన్ పి. ఓ,లు,సెక్టార్ అధికారుల మధ్య పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.

ఎస్.పి.అపూర్వరావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగుండా పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ నవంబర్ 30న పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది. పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్టి), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది అందరూ తేది: 28 నాడు మధ్యాహ్నం 2 గంటల నుండి తరలించడం ( డిప్లయ్) చేయడం జరుగుతుందని ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి నిబంధనలు పాటించాలన్నారు.

# ప్రత్యేక బలగాలతో పోలీసుల కవాతు

అనంతగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుకూల వాతావరణం నెలకొల్పడంలో భాగంగా గ్రామంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా ప్రత్యేక బలగాలతో సోమవారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ప్రజల స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రత కలిపించేందుకు పోలీసు వ్యవస్థ ఉందని తెలిపారు. ఈ కవాత్‌లో ఏఎస్ఐ ఇస్మాయిల్, సిబ్బంది ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

